TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

## విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

| మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 123 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు | శుక్రవారం, అక్టోబర్ 10 2025 | పేజీలు : 8 | వెల : రూ. 4 /- |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 01 | ISSUE NO : 123 | CHIEF EDITOR : CHINNABABU | Friday,october,10,2025 | PAGES : 8 | RS : 4 /- |




### రాష్ట్రంలో భారీగా
## ఐఏఎస్‌ల బదిలీ

- వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు
- వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సమూన్
- ఏపీపీఎస్‌సీ సెక్రటరీగా పి.రవి శుభాష్

అమరావతి, అక్టోబర్ 09: రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మిగతా2లో...

### రాష్ట్ర ఎన్నికల సంఘం
## కీలక నిర్ణయం

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలిపివేత






### స్థానిక ఎన్నికల
# ప్రక్రియకు బ్రేక్

- బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే
- నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి

హైదరాబాద్,అక్టోబర్9: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించిం ది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భ ంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన మిగతా2లో...

### స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ
## వెళుతున్నాం

- నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి
- న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ
- పిసిసి చీఫ్ తదితరులతో సిఎం రేంవత్



హైదరాబాద్,అక్టోబర్9: స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల పక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, మిగతా2లో...

### రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల
## ఎన్నికల నగారా

- ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- మొదటి విడతలో 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు




హైదరాబాద్,అక్టోబర్9: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. మొదటి విడత జెడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు రిటర్నింగ్ అధికారులు. నేటి నుంచి ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించను న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో రెండు విడత లుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగను న్నాయి. మొదటి విడతలో 31 జిల్లాల్లో 58 రెవెన్యూ డివిజన్లు, 292 జెడ్పీటీసీ, 2963 ఎంఎ టీసీ స్థానాలకు నామినేషన్‌లను స్వీకరించను న్నారు.నామినేషన్‌లు వేసే అభ్యర్థు లు కొంత మేర డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. జెడ్పీటీసీ జనరల్ అభ్యర్థి రూ.5000, రిజర్వేషన్ అభ్యర్థి రూ.2,500 డిపాజిట్ చేయాల్సి ఉండగా.. ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థి రూ.2,500, రిజర్వేషన్ అభ్యర్థి రూ.1,250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈనెల 23న పోలింగ్ జరుగనుండగా... నవంబర్ 11న కౌంటింగ్ జరుగనుంది. తొలి విడతలో సిద్ధిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నా బాద్, గజ్వేల్ డివిజన్ పరిధిలోని 15 జెడ్పీటీసీ, 125 ఎంపీటీసీ స్థానాలకు నేటి నుంచి నామినే షన్లు స్వీకరించనున్నారు.




## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
- మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్‌ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్

### 42శాతం రిజర్వేషన్లకు
## కట్టుబడి ఉన్నాం

బిఆర్‌ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న పిసిసి చీఫ్




### 42శాతం రిజర్వేషన్ల కోసం
## గట్టిగా యత్నించాం

- హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యారణ
- బిఆర్‌ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,అక్టోబర్9: బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి మిగతా2లో...

### రాజకీయ ప్రయోజనాలకోసం
## పాకులాట

రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది

బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,అక్టోబర్9: కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యా యం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనా డూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో ప్రభు త్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొ న్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణం గానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపిం చారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శిం చారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధ నలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కా రు వ్యవహరించిందని పేర్కొన్నారు.

# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌కు మోడీ స్వాగతం

**ముంబై, అక్టోబర్ 09:** రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్-బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చు కునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్య లకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

మండల పరిషత్ కార్యాలయాల్లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించ నుండగా.. ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు అధికారులు. మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది. తెలంగాణలో మొదటి విడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత నెల 29న రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించన్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడతలో నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 కాగా, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15, ఎన్నికల తేదీ- అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు- నవంబర్ 11గా నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి విడత ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి విడతలో 292 జడ్‌పిటిసిలు, 2964 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి రెండు దశల్లో ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసిలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 11న ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఓట్ల లెక్కింపు జరుగనుంది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపిటిసి, 565 జెడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.

# సర్కార్ నడవట్లేదు..సర్కస్ నడుపుతున్నారు

**/హైదరాబాద్,అక్టోబర్9:** రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

**హైదరాబాద్,అక్టోబర్9:** బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడా న్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు.

# 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుద నమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయ స్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 09:** సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్‌సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్యఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన్: కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్టెక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: నూరూల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిట్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీథర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ ఛీఫ్.ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ౖ÷నైల్ చేయాలని సూచించారు.పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో-ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబర్9:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. హై కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల పక్రియ ఆపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలపై జారీ చేసిన గెజిట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల పక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది.

# పొత్తులతో సంబంధం లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

### నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటి చైర్మన్



**నమస్తే భారత్ :-మరిపెడ :**స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ ప్రాతినిధ్యం పెంచే విధంగా పొత్తులతో సంబంధం లేకుండా పోటీకి కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆత్మ కమిటీ చైర్మన్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ పొత్తుతో సంబంధం లేకుండా, మన పార్టీ ప్రాతినిధ్యం పెంచే విధంగా బలమైన అభ్యర్థులను ఎంపిక చేసి పోటీలో నిలుపుదామని అన్నారు గత బీఆర్ఎస్ పదేండ్ల ప్రజా వ్యతిరేక పాలన, బిజెపి అవలంబిస్తున్న మతతత్వ ,నియంతృత్వ విధానాలను ప్రతిఘటించే విధంగా వారికి బుద్ధి చెప్పి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఐ అభ్యర్థులకు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు పట్టం కట్టాలని కోరారు.సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై మనువాదుల దాడి భారత రాజ్యాంగ వ్యవస్థ పై జరిగిన దాడి అని, ప్రతీ ప్రజాస్వామిక వాది ఖండించాలని కోరారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, గాడిపల్లి వెంకన్న తురక రమేష్, తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం





**నమస్తే భారత్ :-తొర్రూరు:**సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం వంటిదని తహసిల్దార్ గడీల శ్రీనివాస్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. తహసిల్దార్ మాట్లాడుతూ. ప్రజల కు పారదర్శక పాలన అందించడమే సమాచార హక్కు చట్టం ఉద్దేశం అని తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి శాఖ పై ఉందన్నారు. ఆర్టిఐ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేలా ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి నరసయ్య, ఆర్ఐ నజీముద్దీన్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ పున ప్రతిష్టాపనకు గడ్డం ఆశమ్మ.విరాళం



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:** ఉట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో గల శ్రీ వ్యాసరాయుల మహర్షిచే ప్రతిష్టించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన లో భాగంగా తన వంతు సహాయంగా భక్తితో గడ్డం ఆశమ్మ రూ.పది వేలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మహేష్ గౌడ్,సి.అశోక్,జి.శేఖర్ లకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గడ్డం ఆశమ్మను అభినందించి శాలువాతో సత్కరించారు.అనంతరం కమిటీ సభ్యుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ అంజన్న స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపనలో భాగంగా ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహాయం అందించి విగ్రహ పునః ప్రతిష్టాపనలో భాగస్వాములు కావాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

### ప్రతి ఒక్కరూ శుభ్రతపై శ్రద్ధ చూపాలి
### సూపర్వైజర్ శేఖర్



**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, అక్టోబర్ 9,**పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు శుభ్రతపై శ్రద్ధ చూపాలని సూపర్వైజర్ శేఖర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం లో గురువారం మైలార్దేవులపల్లి డివిజన్ పరిధిలో జివిపి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైజర్ శేఖర్, సంగీత, సి ఓ విజయేందర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బంది చెత్తాచెదారం తొలగించారు. అదేవిధంగా మహిళార్దేవులపల్లి ప్రధాన వీధులు కాలనీలో చెత్త పేరుకు పోకుండా శుభ్రత చర్యలు చేపట్టారు. ప్రజలు నిర్దేశిత స్వచ్ఛ ఆటో లేని చెత్త వెయ్యాలని అధికారులు సూచించారు. అదేవిధంగా తడి పొడి చెత్తను విడిగా వేరు చేయాలని అవగాహన కల్పించారు. చెత్త వెయ్యొద్దు అని సూచిస్తూ పలు ప్రాంతాల్లో ముగ్గుతో హెచ్చరికలు వేశారు. పరిశుభ్రమైన పరిసరాలు సమాజ ఆరోగ్యానికి బాటలు వేస్తాయని అధికారులు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు శుభ్రత పై శ్రద్ధ చూపాలని శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు మనెమ్మ జయంతి నిర్మల అమీనాభి ప్రమీల హేమలత తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం




**నమస్తే భారత్ :-తొర్రూరు:**లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మండలంలోని మాటేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు.సందర్భంగా రామ నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలో ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని, దానికోసం ప్రతిరోజు కొంత సమయం వెచ్చించి వ్యాయామం చేయాలని, ధ్యానం, నడక, సరైన టైం కి నిద్రపోవడం, మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతులుగా. ఉంటామన్నారు. ఈమధ్య పిల్లలు సెల్ ఫోన్ వాడకం ఎక్కువ అవుతుందని, దానివల్ల మానసికంగా దెబ్బతింటున్నారని, యువత ఈ వయసులో మంచి ఆరోగ్యంగా ఉండి కష్టపడి చదువుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. వరల్డ్ సైట్ డే సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేసి, కండ్లు గురించి తగు జాగ్రత్తలు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, స్కూల్ ఇన్చార్జి హెచ్ ఎం ఎల్ల గౌడ్, ఉపాధ్యాయులు సంజయ్ కుమార్, రాజు, లయన్ శోభ రాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజం నిర్మించాలి




**నమస్తే భారత్ :-తొర్రూరు:**పొగాకు రహిత సమాజంకోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ బి. నందనాదేవి అన్నారు.పొగాకు వల్ల కలిగే అనర్థాలపై వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నందనాదేవి మాట్లాడుతూ. పొగాకు, వాటి ఉత్పత్తులను వాడడంవల్ల 60రకాల క్యాన్సర్ల బారిన పడే అవకాశముందన్నారు.ప్రపంచంలో క్యాన్సర్ ద్వారా మరణిస్తున్న వారిలో 25 శాతం మందికి పొగాకు కారణం అవుతోంది. ప్రతి ఏటా 10 లక్షల మంది పరోక్షంగా సిగరెట్ పొగ పీల్చడం ద్వారా మరణిస్తున్నారు. అగ్ని ప్రమాదాలకు అనేకసార్లు సిగరెట్లు కారణమవుతున్నాయి. పొగాకు వాడకం వల్ల సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది%శ్రీ% పొగాకు తాగే వారిలో సాధారణ పౌరుల కన్నా 22 రెట్లు ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. దంత వైద్యురాలు మీరాజ్ మాట్లాడుతూ. పొగాకును సిగరెట్ మరేదైనా రూపంలో తీసుకుంటే ప్రమాదకర జబ్బులు వస్తాయన్నారు. పంటిపై ఎనామిల్ దెబ్బతింటుందని, నోటిలో పుండ్లు ఏర్పడతాయి అన్నారు. పొగాకు తరచుగా తీసుకుంటే నోటి, గొంతు క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. యువత, విద్యార్థులు పొగాకు మత్తుపదార్థాల జోలికి వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, కానిస్టేబుల్ రవీందర్, ఎం ఎల్ హెచ్ పీ ప్రవంతి, ఏఎన్ఎం అనిత, ఆశా శ్రీలత, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్.
### నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్.




**నారాయణపేట్ / :**స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరి స్తూ నారాయణ పేట జిల్లాలో తొలి విడత ఎం.పి.టి.సి, జెడ్.పి.టి.సి స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా పరిధిలోని 8 మండలాలు దామరగిద్ద, నారాయణ పేట, ధన్వాడ, మరికల్, కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూరు జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధిలోని 82 ఎంపిటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ, నారాయణపేట క్లస్టర్ పరిధిలోని పేరపళ్ళ, సింగారం, బైరంకొండ ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను, అలాగే నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాజాపూర్- 1, జాజాపూర్ – 2, శేర్నపల్లి ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాలు, అలాగే దామరగిద్ద మండల కేంద్రంలోని జెడ్పీటీసీ, క్లస్టర్ పరిధిలోని ఎంపీటీసీ స్థానాల నామినేషన్ కేంద్రాలను ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారా అని పరిశీలించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా?లేదా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని ఆర్.ఓలను ఆదేశించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామినేషన్ పత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సెప్టెంబర్ 29 వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. అందులో భాగంగా జిల్లాలో మొదటి విడతలో 8జడ్పీటీసీలు స్థానాలు, 82 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు. ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాలయాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# నిరంతరం ఉపాధ్యాయుల సేవలో తపస్





**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**ఉపాధ్యాయులకు వృత్తి పరమైన అంశాలలో సహకారం అందించడంలో తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని మండల అధ్యక్షులు కృష్ణ, జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప తెలిపారు. వారు మాట్లాడుతూ, "ఉపాధ్యాయ వృత్తిలో చేరిన దగ్గరినుంచి విధి నిర్వహణ వరకు అవసరమైన సేవలను తపస్ నిరంతరం అందిస్తోంది. గత సంవత్సరం విధుల్లో చేరిన ఉపాధ్యాయుల సర్వీస్ బుక్స్ ముద్రించి, వాటిని రాయించి అందించడం ద్వారా తపస్ తన ప్రతిబద్ధతను మరోసారి చాటుకుంది," అని అన్నారు. వారు ఇంకా పేర్కొంటూ, "ఉపాధ్యాయుల వృత్తి పరమైన సమస్యల పరిష్కారంతో పాటు, వారికి బోధనలో స్వేచ్ఛ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో తపస్ నిరంతరం కృషి చేస్తోంది," అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా మీడియా ఇన్చార్జ్ కిరణ్, మండల కార్యదర్శి గోపాల్, కోశాధికారి బన్నేష్, నాయకులు నర్సిములు, ఉపాధ్యాయులు శ్రీధర్, హాజి బాబా, అశోక్, సోహైల్, మహేష్, మంజుల, రవళిక, శివాని, గోదావరి, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా ప్రభుత్వం అరెస్టులు

### ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా నిరంకుశత్వమా
### ఫ్రీ బస్సులంటూ బస్సు చార్జీలు పెంచుతారా...?
### సీనియర్ నాయకులు రాజేందర్ హనుమంతు ముదిరాజ్




**నమస్తే భారత్, రాజేంద్రనగర్, అక్టోబర్ 9,** ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా ఈ ప్రభుత్వం అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు చిన్నగండు రాజేందర్ హనుమంతు ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో గురువారం టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన చలో బస్ భవన్ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న కార్యకర్తలను ముందస్తుగానే హౌజ్ రెస్టు లు చేయడం ఎంతవరకు సమంజసం అని పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్ అన్నారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వము లేక నిరంకుషత్వమా మహిళలకు ఫ్రీ బస్సులు అంటూ గొప్పలు చెప్పుకుంటూ బస్సు చార్జీలు పెంచడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అన్యాయంపై మాట్లాడితే అరెస్టులు చేయడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. బస్ చార్జీలను విపరీతంగా పెంచి ప్రయాణికుల పై ఈ ప్రభుత్వం శఠ గోపం పెడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజలకు అలవికాని హామీలు ఇచ్చి హామీలు అమలు చేయలేక హామీలపై అడిగితే ఈ ప్రభుత్వం అరెస్టులకు పాల్పడుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆర్గారంటీల పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు.

## తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు-సి డబ్ల్యూ ఎఫ్ ఐ

### రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొండ ఉప్పలయ్య.




**నమస్తే భారత్ :-మరిపెడ :**తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు–సి డబ్ల్యూ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొండ ఉప్పలయ్య ఎంపికయ్యారు. సంఘం రాష్ట్ర నాల్గవ మహాసభలు గత రెండు రోజులుగా హైదరాబాద్ నగరంలోని సుందరయ్య భవనంలో విజయవంతంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లాలో భవన నిర్మాణ కార్మిక సమస్యల పరిష్కారం కోసం కొండ ఉప్పలయ్య నిరంతరం కృషి చేశారు. వందలాదిమంది కార్మికులకు హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం అందే విధంగా కార్మికులకు కోసం పోరాడారని తెలిపారు. ఉప్పలయ్య చేసిన పోరాటాలకు రాష్ట్ర సంఘం ఆయనకు ప్రత్యేక గుర్తింపునిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో నూతన రాష్ట్ర కమిటీని18 మంది తొ ఎన్నుకున్నారు. మరిపెడ నుండి కమిటీలో కొండ ఉప్పలయ్యకు స్థానం దక్కడం పట్ల భవన నిర్మాణ కార్మిక సంఘం మరిపెడ మండల నాయకులు కొండా వెంకన్న, యాదగిరి, భూషీపాక ముత్తయ్య లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## ధ్వంసం అయిన రోడ్లు,డ్రైనేజి పైపులు,కాల్వర్టుల ను వెంటనే మరమ్మతులు చేయాలి గ్రామస్థులు





**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి బీటి రోడ్డు మంజూరు ఐయ్యింది. బిజ్వార్ నుంచి కొత్తపల్లి వరకు,బీటి రోడ్డు పనులు కొనసాగుతున్న సందర్భంలో రోడ్డు మారమ్మతుల,భాగంగా టిప్పర్లు,మట్టి నీ తరలించే, క్రమంలో కొత్తపల్లి గ్రామం,మీదుగా వెళ్తాయి. గ్రామంలో ఉండే సిసి రోడ్లు,డ్రైనేజి పైపులు,కలవర్టు,పూర్తిగా ధ్వంసం కావడం జరిగింది. వాటిని మారమ్మతులు చేయమని,కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా సమాధానం. చెప్పి తప్పించుకుంటున్నారు. ధ్వంసం అయిన రోడ్లు,కలవర్టలకు తూ తూ మంత్రంగా మట్టి వేసి,చేతులు దులుపుకున్నారు. గ్రామంలో రోడ్లు అస్తవ్యస్తంగా,మారిపోయాయి. అధికారులు స్పందించి. ధ్వంసం అయిన వాటికి మరమ్మతులు చేయించాలని,గ్రామస్తులు కోరుతున్నారు.

# పిడుగు పటుకు మహిళా మృతి



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణపేట శివారులో విషాద ఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ శివారు. ప్రాంతానికి చెందిన కందుకూరు పద్మ అనే మహిళ, తన పొలంలో పత్తి తిస్తున్నా సమయంలో సాయంత్రం, ఉరుములు మెరుపులతో కుడిన భారి వర్షంలో పిడుగు పడి అక్కడికి అక్కడే, మృతి చెందింది విషయం తెలుసుకున్న, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మృత దేహాన్ని పరిశీలించారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పట్టణ నాయకులు ఎండీ సలీం మరియూ ఇతతర నాయకులు ఉన్నారు.

# సీజీ పైన దాడిని ఖండిస్తూ - భారత రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చిన యువ చైతన్య యూత్



**నమస్తే భారత్ :-మరిపెడ :**భారత ప్రధాన న్యాయమూర్తి (సీజీ ) పైన జరిగిన దాడిని యువ చైతన్య యూత్ తీవ్రంగా ఖండిస్తోంది.దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అయిన న్యాయ వ్యవస్థపై ఇలాంటి దాడులు చేయడం భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని యువ చైతన్య యూత్ పేర్కొంది.సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ,భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పిస్తుంది. దాన్ని కాపాడటం మనందరి బాధ్యత. న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడేందుకు సమాజం ఐక్యంగా నిలవాలి" అని తెలిపారు.యువ చైతన్య యూత్ తరపున ప్రభుత్వం, ప్రజలకు పిలుపునిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం, న్యాయాన్ని గౌరవిద్దాం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా పోషణ మాసోత్సవాలు

## పౌష్టికాహారం,పరిశుభ్రత పై అవగాహను







**నమస్తే భారత్ :-మరిపెడ :**ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలో భాగంగా గురువారం మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఐసిడిఎస్ మరిపెడ ప్రాజెక్ట్ ఎల్లంపేట సెక్టార్ అనేపురం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి అంగన్ వాడీ సూపర్వైజర్ ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు బాలికలు,గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అంగన్ వాడీ టీచర్లు వారికి సలహాలు,సూచనలు అందజేయాలని తెలిపారు. నేటి సుపోషిత కిశోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలని, తల్లులు బాలింతలు, గర్భిణీ స్త్రీలు శ్రీమంతాలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూపర్వైజర్ ఉషారాణి సూచించారు.ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు, ఆకు కూరలు, పప్పు దినుసుల ప్రదర్శన ఏర్పాటుచేసి పౌష్టికాహారం పై తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో.డాక్టర్.సౌజన్య .సూపెర్వైజర్ ఉషారాణి అంగన్వాడి టీచర్స్ శిరీష సరిత మల్లికంభ భద్రమ్మ విలేజ్ పెద్దలు ఆశ కైక తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# ఆయుర్వేద ప్రకారం ఈ నియమాలను పాటిస్తే ఎలాంటి రోగాలు ఉండవు..

100 ఏళ్ల వరకు ఆరోగ్యంగా జీవిస్తారు.. ఆయుర్వేదానికి ఎన్నో వేల ఏళ్ల చరిత్ర ఉంది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రాచీనమైన వైద్య విధానాల్లో ఆయుర్వేదం ఒకటిగా పేరుగాంచింది. గతంలో ఆయుర్వేద వైద్యానికి అంతగా ప్రాధాన్యత ఉండేది కాదు. కానీ ప్రస్తుతం చాలా మంది ఈ వైద్య విధానంలో చికిత్స పొందేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. భారతీయ సంప్రదాయ వైద్య విధానమైన ఆయుర్వేదానికి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ సైతం లభిస్తోంది. అయితే ఆయుర్వేద అంటే కేవలం ఔషధాలు మాత్రమే కాదు, మన జీవన విధానానికి సంబంధించి అనేక సూత్రాలను అందించింది. కానీ చాలా మంది వాటిని పాటించడం లేదు. ఆహారపు అలవాట్లతోపాటు ఆరోగ్యం విషయంలోనూ ఆయుర్వేదం పలు సూత్రాలను, నియమాలను రూపొందించింది. వాటిని పాటిస్తే మన జీవన విధానం మెరుగు పడడమే కాదు, రోగాలు రాకుండా చూసుకోవచ్చు. 100 ఏళ్ల పాటు ఎలాంటి రోగాలు రాకుండా దీర్ఘాయుష్షుతో జీవనం సాగిస్తారు. ఇక మన ఆరోగ్యానికి ఆయుర్వేదం అందిస్తున్న ఆ నియమాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.పరగడుపునే..చాలా మంది ఉదయం నిద్రలేచిన వెంటనే టీ లేదా కాఫీలను పరగడుపునే సేవిస్తుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం గోరు వెచ్చని నీళ్లను తాగాల్సి ఉంటుంది. అలా కాకుండా టీ, కాఫీలను తాగితే పొట్టలో యాసిడ్ల ప్రభావం పెరిగి దీర్ఘకాలంలో అల్సర్లు, ఇతర జీర్ణాశయ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక ఉదయం పరగడుపున గోరు వెచ్చని నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండడంతోపాటు శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. అలాగే బరువు కూడా తగ్గుతారు. ఇక చాలా మంది తమ బరువును చెక్ చేసుకోరు. ఆయుర్వేద చెబుతున్న ప్రకారం కనీసం 3 లేదా 4 రోజులకు ఒకసారి అయినా లేదా వారానికి ఒకసారి అయినా శరీర బరువును కచ్చితంగా చెక్ చేసుకోవాలి. దీని వల్ల మీరు ఎంత బరువు ఉన్నారు, తగ్గాలా, పెరగాలా అన్న విషయం సులభంగా అర్థమవుతుంది. దాన్ని బట్టి బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు.బరువుకు తగినట్లుగా..చాలా మంది తమ శరీర బరువుకు తగిన విధంగా ఆహారాలను తినరు. బరువు ఎక్కువగా ఉన్నవారు ఇంకా ఎక్కువ ఆహారాలను తింటారు. తక్కువ బరువు ఉన్నవారు సరిగ్గా ఆహారం తినరు. ఈ పద్ధతిని మార్చుకోవాలి. మీ శరీర బరువుకు తగినట్లుగా రోజూ ఆహారం తినాల్సి ఉంటుంది. ఆయుర్వేద ప్రకారం రోజూ ఒకే సమయానికి భోజనం చేయాలి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఒకే సమయానికి ఆహారాన్ని తినాలి. తీసుకునే భోజనంలో ద్రవ, ఘనాహారాలు ఉండాలి. జీర్ణాశయంలో పావు వంతు ఖాళీ ఉంచాలి. అప్పుడే ఆహారం సరిగ్గా జీర్ణం అవుతుంది. భోజనానికి, భోజనానికి మధ్య కనీసం 4 నుంచి 5 గంటల వ్యవధి ఉండాలి. రోజులో ఒక్కసారి అయినా కుటుంబ సభ్యులతో లేదా స్నేహితులతో కలసి భోజనం చేయాలి.వ్యాయామం తప్పనిసరి..భోజనం చేసేటప్పుడు నీరు అస్సలు తాగరాదు. తప్పదనుకుంటే చాలా స్వల్పంగా నీటిని తాగాలి. భోజనానికి ముందు, భోజనం చేసేటప్పుడు, చేశాక ఎట్టి పరిస్థితిలోనూ చల్లని నీరు, పానీయాలను తాగరాదు. వారంలో ఒక్కసారి నూనెతో శరీరాన్ని మసాజ్ చేయాలి. ఇందుకు నువ్వుల నూనెను వాడితే మంచిది. దీని వల్ల శరీరం తేలిగ్గా మారుతుంది. చక్కని వర్చస్సు సొంతమవుతుంది. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. అలాగే శరీరం ఉన్న స్థితిని బట్టి నిత్యం వ్యాయామం చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తులు వారంలో కనీసం 3 రోజులు వ్యాయామం చేసేలా ప్లాన్ చేసుకోవాలి. ఇతర వ్యక్తులు వారంలో కనీసం 5 రోజులు, రోజుకు 30 నిమిషాల పాటు అయినా వ్యాయామం చేయాల్సి ఉంటుంది. దీని వల్ల అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఇలా ఆయుర్వేద ప్రకారం పలు నియమాలను పాటిస్తుంటే ఆరోగ్యంగా ఉంటారు. 100 ఏళ్ల వరకు ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా లేకుండా జీవిస్తారు.

# లంబాడీలను ఎస్టీ హోదా తొలగింపు కు దీర్ఘకలిక పోరాటం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్

## మేడారం సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో గూడెం గూడెం లోకి లంబాడా హఠావో ఉద్యమాన్ని తీసుకువెళ్తాం



**ములుగు జిల్లానమస్తే భారత్(ప్రతినిధి):**ఆదివాసి సంఘాల సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పిలుపు ఎస్టి జాబితాలో కలిపిన చట్టబద్ధతలేని ఇతర తెగలపై గల్లీ నుండి ఢిల్లీ వరకు లడాయికి సిద్ధం ఆదివాసి నాయకుల ఏక అభిప్రాయం మేడారం, అక్టోబర్ 9 తెలంగాణ వ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇతర కులాలను మైదాన ప్రాంత బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ లంబాడ హఠావో ఏజెన్సీ బచావో నినాదంతో గూడెం, గూడెం విస్తృతమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రతి ఒక్క ఆదివాసి సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ఆదివాసి సంఘాల ఐక్య కార్యశరణ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పిలుపునిచ్చారు గురువారం ములుగు జిల్లా మేడారం కేంద్రాల్లో ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్రస్థాయి సమావేశం సీనియర్ నాయకులు వట్టం ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈ సమావేశంలో పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు తమ అభిప్రాయాలని తెలియజేశారు తొలత ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ పూనేం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా సెప్టెంబర్ 28 ప్రారంభమైన ఈ ధర్మ యుద్ధ సంగ్రామం అక్టోబర్ 5న ఒక విస్తృతమైన ఆదివాసీ సంఘాల ఐక్య కార్యచరణ కమిటీగా ఏర్పడి నేడు మేడారం సమ్మక్క సారలమ్మ సాక్షిగా ఉద్యమ పంథల్లోకి వెళ్ళబోతుందని తెలియజేశారు రానున్న రోజుల్లో ఆదివాసి యోధుడు కొమరం భీమ్ పోరాట నేల జోడెన్ ఘాట్ మరో సమావేశాన్ని నెరవేస్తున్నట్లు తెలిపారు రాష్ట్రంలోనే ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో లంబాడ హఠావో ఉద్యమాన్ని బలోపేతం చేయుటకు విద్యార్థి, మహిళ,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో విస్తృతమైనటువంటి ఉద్యమ రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు ఆదివాసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదివాసి సంఘాల ఐక్య కార్యచన కమిటీ నాయకులు మడి సాయిబాబా మాట్లాడుతూ ఆదివాసి సంఘాలు ఒక తాటిపై నిలిచినప్పుడు ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్ళగలమని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 9 ఆదివాసి తెగలైనా కోయ,గోండు,నాయక పోడ్, మన్నె వారు,చెంచు,ప్రధాన్, తోటి,అందు,కొండ రెడ్డి తుడుం నగరా మోగించాలని పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు. సమావేశ అధ్యక్షులు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ గడిచిన 50 సంవత్సరాలుగా వలస బంజారా లు ఇతర మైదాన ప్రాంత తెగలు ఆదివాసి హక్కులను చట్టాలను దొడ్డి దారిని దోచుకుంటూ రిజర్వేషన్లు -విద్య -ఉపాధి అవకాశాలు, వనరులు, భూములు దోచుకుంటూ ఆదివాసులను అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఈ సమస్యపై స్పందించాలని డిమాండ్ చేశారు సమావేశానికి ముందుగా సమ్మక్క సారక్క గద్దెల సందర్శించుకొని ఈ ఉద్యమానికి ఆశీస్సులు కోసం ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు పూజలు నిర్వహించారు ఈ సమావేశంలో ఆదివాసి సంఘాల ఐక్య కార్య చరణ కమిటీ నాయకులు ఉకె రవి జాక్ అదికార ప్రతినిధి( ఆదివాసి సేన), వాసం రామకృష్ణ దొర (ఆదివాసి సంఘాల పొలిటికల్ జేఏసీ ), కొరస నరసింహమూర్తి ( ఆదివాసి నవనిర్మాణ సేన ), సోయం కన్నరాజు అధికార ప్రతినిధి( ఆదివాసి 9 తెగల సమన్వయకర్త ), పూనెం రామచందర్ ( ఆదివాసి భూమి పుత్రుల సంఘం ) కోర్స నరేష్ (ఆదివాసి విద్యార్థి సేన ) వాసం నాగరాజు,ముదరాజు, ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను పోలేబోయిన ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారుపూనెం శ్రీనివాస్ ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్.

# ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది

## మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
## షాద్ నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్ నగర్ లో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నేతలు
## 4000 పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు కూలీలకు 12,000, రైతు భరోసా నిధులు, కల్యాణ లక్ష్మి తులం బంగారం, సిలిండర్లకు 500 సబ్సిడీ వంటి పథకాలు అమలుకోవడం లేదని అంజయ్య యాదవ్ ముందు గోడు వెళ్ళబోసుకున్న బాధిత ప్రజలు
## కేసీఆర్ అన్ని పథకాలను అందిస్తే రేవంత్ రెడ్డి దొంగ మాటలు చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు
## రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని బహిరంగంగా హెచ్చరించిన మహిళలు
## కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన










**నమస్తే భరత్ షాద్ నగర్ అక్టోబర్ 09:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి బాకీ పడిందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్ నగర్ లో స్వయంగా ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? అనే విషయాలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్న అనంతరం మాట్లాడారు. వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను మర్చిపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని, పేద ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. సాధారణ కుటుంబానికి సైతం కాంగ్రెస్ ప్రభుత్వం వేల రూపాయలు బాకీ పడిందని, కాంగ్రెస్ చేతిలో మోసపోయామని పేద ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఇందులో భాగంగానే 4000 పింఛన్లు, రాయితీ సిలిండర్లు, గృహ జ్యోతి విద్యుత్తు, రైతు కూలీలకు 12,000, మహిళలకు 2500, విద్యార్థులు విద్యార్థినీలకు స్కూటీలు, రైతు భరోసా నిధులు, రైతు రుణమాఫీ, బతుకమ్మ చీరల పంపిణీ వంటి ఎన్నో పథకాలు అమలు చేయడం లేదని ప్రజలు బహిరంగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారని చెప్పారు. అంజయ్య యాదవ్ ముందే పలువురు మహిళలు, వృద్ధులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తిట్ల దండకాన్ని వల్లించారు. మోసపోయి ఓటు వేశామని, మరోసారి ఓట్ల కోసం వస్తే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని బహిరంగంగానే మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెబితే ఉన్న ఇల్లును కులాకొట్టుకున్నామని, ఇప్పుడు ఎవరు పట్టించుకోవడంలేదని ఓ మహిళా వాపోయింది. గృహ జ్యోతి ద్వారా జీరో బిల్లు రావడం లేదని, మా కుటుంబం అత్యంత పేదరికంలో ఉందని ఓ వృద్ధురాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. పండుగ పూట ఒక్క బతుకమ్మ చీర కూడా ఇవ్వలేదని, కేసీఆర్ ఉన్నప్పుడు నాలుగైదు రోజుల ముందే ఇంటింటికి చీరలు ఇచ్చిండని గుర్తు చేశారు. మా కూతురు పెళ్లి అయి ఆరు నెలలు గడిచిన ఇప్పటికీ తులం బంగారం ఊసే లేదని, మాకు బంగారం ఇస్తాడని నమ్మకమే లేదని ఓ మహిళ వాపోయింది. ఇలా అడుగడుగునా ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు. ప్రజల ఆవేదనను గ్రహించిన అంజయ్య యాదవ్ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, మండల అధ్యక్షులు నటరాజ్, మాజీ కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, యుగంధర్, వెంకట్రాంరెడ్డి, కౌసల్య శంకర్, చిన్న యాదగిరి, నాయకులు దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీను, రవి యాదవ్, గోపాల్ గౌడ్, నందిగామ శ్రీను, భిక్షపతి, బిలాల్, రాం చందర్, గుండు అశోక్, శివ, సాధక్, మహమూద్, నార్ల శ్రీనివాస్, సంజు నాయక్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# జుట్టు రాలడం ఇబ్బంది పెడుతుందా..? అన్ని రకాల జుట్టు సమస్యలకు కలబందను ఇలా వాడండి..!



ప్రస్తుతం చాలా మంది జుట్టు సంబంధిత సమస్యలతో సతమతం అవుతున్నారు. జుట్టు రాలడంతోపాటు చుండ్రు, జుట్టు పొడిబారడం వంటి సమస్యలు చాలా మందిని ఇబ్బంది పెడుతున్నాయి. జుట్టు రాలేందుకు అనేక కారణాలు ఉంటాయి. కాలుష్యం, నివసిస్తున్న వాతావరణం, వాడుతున్న నీరు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉండడం, ఒత్తిడి, ఆందోళన ఎక్కువగా ఉండడం, హార్మోన్ల సమస్యలు వంటి అనేక కారణాల వల్ల జుట్టు రాలుతుంది. అలాగే జుట్టు కుదుళ్ల వద్ద దురద కూడా వస్తుంది. దీంతో చుండ్రు పెరుగుతుంది. అయితే ఈ సమస్యలన్నింటికీ కలబంద చక్కని పరిష్కారాన్ని చూపిస్తుంది. కలబంద మొక్కలు మన అందరి ఇళ్లలోనూ పెరుగుతాయి. కలబంద గుజ్జును తాజాగా సేకరించి దాన్ని జుట్టుకు రాస్తుంటే జుట్టు సమస్యలు అన్నింటి నుంచి బయట పడవచ్చు. అందుకు గాను కలబందతో పలు ఇంటి చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.కలబంద, కొబ్బరినూనె..2 టేబుల్ స్పూన్ల తాజా కలబంద గుజ్జును సేకరించాలి. అందులో 1 టేబుల్ స్పూన్ కొబ్బరినూనెను వేసి బాగా కలపాలి. అవసరం అనుకుంటే కొబ్బరినూనెను కాస్త వేడి చేయవచ్చు. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా బాగా రాయాలి. తరువాత 30 నుంచి 60 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. అనంతరం తలస్నానం చేయాలి. ఈ చిట్కాను వారానికి ఒకసారి పాటిస్తే చాలు, శిరోజాల సమస్యలు అన్నీ తొలగిపోతాయి. అలాగే 2 టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జు, 2 టేబుల్ స్పూన్ల పెరుగు, 1 టీస్పూన్ తేనెను తీసుకుని బాగా కలిపి మిశ్రమంలా చేయాలి. దీన్ని జుట్టుకు బాగా రాయాలి. 20 నుంచి 30 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ చిట్కాను కూడా వారంలో ఒకసారి పాటించవచ్చు. దీంతో శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

కలబంద, ఉల్లిపాయల రసం..

కలబంద గుజ్జులో ఉల్లిపాయల రసం కలిపి రాస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఒక ఉల్లిపాయను కట్ చేసి మిక్సీలో వేసి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. అందులో 1 టేబుల్ స్పూన్ మోతాదులో కలబంద గుజ్జును కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా బాగా రాయాలి. 1 గంట సేపు వేచి ఉన్నాక తలస్నానం చేయాలి. ఇలా వారంలో ఒకసారి చేస్తుంటే జుట్టు సమస్యలు తగ్గిపోతాయి. కలబంద గుజ్జులో మెంతులను కలిపి కూడా జుట్టుకు రాయవచ్చు. 2 టేబుల్ స్పూన్ల మెంతులను నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ మెంతులను మెత్తని పేస్ట్‌లా మార్చాలి. అందులో 3 టేబుల్ స్పూన్ల మోతాదులో కలబంద గుజ్జును కలిపి మిశ్రమంలా చేయాలి. దీన్ని జుట్టుకు బాగా పట్టించాలి. గంట సేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఈ హెయిర్ ప్యాక్‌ను కూడా వారంలో ఒకసారి ఉపయోగించవచ్చు. దీంతో కూడా జుట్టు సమస్యలను తొలగించుకోవచ్చు.

జాగ్రత్తలు తప్పనిసరి..

కలబంద మనకు ఆరోగ్య ప్రయోజనాలను మాత్రమే కాదు, సౌందర్య పరంగా కూడా లాభాలను అందిస్తుంది. అయితే కలబంద అందరికీ పడదు. కొందరికి అలర్జీ ఉంటుంది. కనుక అలర్జీ ఉన్నవారు ముందుగా కలబందతో ప్యాచ్ టెస్ట్ చేయాలి. అందుకు గాను కొద్ది మొత్తంలో కలబంద గుజ్జును తీసుకుని చర్మంపై రాసి కాసేపు ఆగి చూడాలి. ఎలాంటి అలర్జీ రియాక్షన్ రాకపోతే మీరు కలబంద గుజ్జును ఉపయోగించవచ్చు. కలబంద గుజ్జుకు అలర్జీ ఉంటే చర్మం ప్రభావితమవుతుంది. వెంటనే చర్మంపై దురదలు, దద్దుర్లు వస్తాయి. కనుక అలర్జీ ఉన్నవారు కలబంద గుజ్జును ఉపయోగించకూడదు. ఇక కలబంద గుజ్జు సహజసిద్ధంగా లభించింది అయి ఉండాలి. అలా ఉంటేనే ఎక్కువ ఫలితం ఉంటుంది. ఏదైనా ఒక చిట్కాను మాత్రమే తరచూ పాటించాలి. దీంతో మెరుగైన ఫలితం లభిస్తుంది. ఇలా కలబందను వాడితే జుట్టు సమస్యలు అన్నింటికీ చెక్ పెట్టవచ్చు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
శుక్రవారం,
అక్టోబర్ 10, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాడివేడి చర్చ

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల అంశంపై రెండో రోజు విచారణ ప్రారంభమైంది. ఇరువర్గాలు ధర్మాసనం ఎదుట వాడివేడి వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు మెదలుపెట్టారు. సమగ్ర సర్వే చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని కోర్టుకు ఆయన తెలిపారు. డోర్ టు డోర్ సర్వేకు అన్ని పార్టీలు మద్దతిచ్చాయని పేర్కొన్నారు. అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం ప్రకారమే సర్వే జరిపామని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 57.6 శాతం బీసీ జనాభా ఉందని తేలిందని హైకోర్టుకు ఏజీ సుదర్శన్‌రెడ్డి వివరించారు. సర్వే డేటా ఆధారంగానే రిజర్వేషన్లు ఖరారు చేశారని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయించిందని చెప్పారు. బీసీ బిల్లుపై ఒక్క పార్టీ కూడా అభ్యంతరం తెలపలేదని గుర్తు చేశారు. బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపలేదు కాబట్టి.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బిల్లు ఆమోదం పొందినట్టే అని వివరించారు. ఒకవేళ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపి ఉంటే.. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసి ఉండేదని అన్నారు. మార్చి నుంచి గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉందని తెలిపారు. గవర్నర్ గడువులోపు ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదని ఆయన గుర్తు చేశారు. వాదనల నేపథ్యంలో బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందా? అని హైకోర్టు ప్రశ్నించింది. దానికి సుదర్శన్ రెడ్డి సమాధానం చెబుతూ.. ఎలాంటి అభ్యంతరం లేకుండా ఆమోదించిందని స్పష్ట చేశారు. అలాగే.. ఇందిరా సహానీ కేసుపై ఏజీ సుదర్శన్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వేరు.. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు వేరని తేల్చి చెప్పారు. ఇందిరా సహాని కేసు విద్య, ఉద్యోగాలకు సంబంధించినదని పేర్కొన్నారు. సహాని కేసు స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తించదని ఉద్ఘాటించారు. రాజకీయ రిజర్వేషన్ల కోసం మాత్రమే జోవో తెచ్చామని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందని తెలిపారు. ఈ సమయంలో కోర్టుల జోక్యం సరికాదని సూచించారు. శాస్త్రీయ సమాచారంతో రిజర్వేషన్లు తీసుకొచ్చామని నొక్కిచెప్పారు. ఏ రాష్ట్రం దగ్గర శాస్త్రీయ సమాచారం లేదని ఏజీ సుదర్శన్‌రెడ్డి తన వాదనలు ముగించారు. అనంతరం సీనియర్ న్యాయవాది రవివర్మ ప్రభుత్వం పక్షాన వాదనలు కొనసాగించారు. 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దని రాజ్యాంగంలో ఎక్కడా లేదని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం రిజర్వేషన్లు 50 శాతం దాటి పెంచుకోవచ్చని పేర్కొన్నారు. 85 శాతం జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 67శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. 15 శాతం జనాభా ఉన్న ఓసీలకు 33 శాతం స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉందని రవివర్మ స్పష్టం చేశారు.



## మద్యం షాపుల దరఖాస్తుకు 18 వరకు గడువు



హైదరాబాద్: చార్మినార్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2025-27 సంవత్సరానికి గాను మద్యం షాపుల నిర్వహణకు లైసెన్స్ పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు చార్మినార్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. రిటైల్ మద్యం షాపుల నిర్వహణకు 2025 డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 2027 నవంబర్ 30 వ తేదీ వరకు నడిపించుకోవడానికి కొత్త లైసెన్సులను పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆయన తెలిపారు. 21 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు కలిగిన వారు ఎవరైనా రూ. మూడు లక్షలు (నాన్ రిఫండబుల్) చెల్లించి ఈ నెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. షాపు కేటాయింపు పొందిన వారికి లైసెన్సు రెండేళ్ల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు. మద్యం దుకాణాల కోసం తమ దరఖాస్తులను సంబంధిత డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,ఎక్సైజ్, తెలంగాణ రాష్ట్రం కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్‌జిల్లాకు సంబంధించిన మద్యం దుకాణాల దరఖాస్తులు నాంపల్లిలోని అబ్కారీ భవన్‌లో నాలుగో అంతస్తులో స్వీకరించబడతాయన్నారు.

# నిరుద్యోగుల ఉసురుపోసుకోవద్ద

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారు ఉసురుపోసుకోవద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల త్యాగఫలితమే ప్రత్యేక తెలంగాణ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంతానికి పోయి గ్రూప్-1 అభ్యర్థుల ఉద్యోగాల విషయంలో డివిజన్ బెంచ్ హైకోర్టు, ఆపై సుప్రీంకోర్టుకు వెళ్లి బేషజాలకు పోవద్దన్నారు. ప్రభుత్వం చేసిన నియామక ప్రక్రియలో ప్రతి అడుగులో తప్పులు ఉన్నాయని విమర్శించారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అశోక్‌నగర్‌లో పర్యటించి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు పెట్టి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అమలు చేయడంలో విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ఉద్యోగాలను ఇచ్చి కొత్త ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగులు, విద్యార్థులను మోసం చేస్తోందన్నారు. ఈ విషయం లో ప్రొఫె సర్ హరగోపాల్ మాట్లాడాలన్నారు. మిమ్మల్ని చూసి విద్యార్థులు, నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, వారికి అన్యాయం చేయవద్దన్నారు. కోర్టుల్లో నిరుద్యోగుల ఆవేదనను జడ్జీలకు అర్థమయ్యేలా పోరాటం చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు రద్దు చేసి మళ్లీ కొత్త పరీ క్షలు నిర్వహించాలని ఆమె డి మాండ్ చేశారు. కార్యక్రమ ంలో విద్యార్థులు, నిరుద్యో గులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సీఎం డౌన్ డౌన్

## హైకోర్టు వద్ద బీసీ నేతల నినాదాలు



హైదరాబాద్ : రాష్ట్ర హైకోర్టు వద్ద బీసీ సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. సీఎం డౌన్ డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేతలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై రెండు రోజుల పాటు హైకోర్టులో సుదీర్ఘ విచారణ కొనసాగిన సంగతి తెలిసిందే

# స్థానిక సంస్థల ఎన్నికలు సీఎం కీలక ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబర్ 9: ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. (గురువారం) కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ ప్రక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఫైనల్ చేయాలని సూచించారు పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల ప్రక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.




## బీసీలకు తీరని అన్యాయం
## తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తాం

హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించకపోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. హైకోర్టు వద్ద ఆర్ కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండే. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. సాయంత్రంలోగా ప్రభుత్వం స్పందన ఏంటో చూస్తాం. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి రాష్టాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. సాయంత్రంలోగా ప్రకటించాలి. లేదంటే పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా..? బీసీలంటే అంత చులకనగా ఉందా..? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.



# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే స్పందించిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, అక్టోబర్ 09: రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించిచడంపై కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ - బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు. %దీ=ూ%, బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. బీసీలకు 42 శాతంపై అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన కూడా స్టే విధించడం విచారకరమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్నాం.. కానీ కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా కులగణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. నోటి కాడ ముద్ద ఎవరు లాగేసారో కోర్ట్ తీర్పు కాపీ వచ్చాక చెబుతామని హెచ్చరించారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీ బిడ్డలు అధైర్య పడాల్సిన అవసరం లేదని. .కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఏబీఎన్ తో మాజీ ఎంపీ వీ. హనుమంత రావు మాట్లాడారు. కోర్టు తీర్పు చాలా బాధ కలిగించిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తమ నోటి దగ్గరి ముద్దను లాక్కున్నారని మండిపడ్డారు. తారిఖ్ పే తారిఖ్ అని కోర్టు మరో తారిఖ్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం తరఫున చేయాల్సింది చేశామని చెప్పారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో బీసీలు వచ్చే వరకు తమకు అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'హైకోర్టు తీర్పుతో చాలా నిరాశ చెందాం. బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేశారు. కులగణనతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాము. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయింది.. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడుతాం. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. సీఎం రేవంత్ నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం' అని అన్నారు.




## సామాజిక పురోగతికి సోషలిజమే మార్గం




హిమాయత్‌నగర్,అక్టోబర్9 : విప్లవ పోరాట యోధుడు చేగువేరా జీవితం యువతకు ఆదర్శమని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర కార్యానిర్వహక అధ్యక్షుడు ఎన్. శ్రీకాంత్,నగర అధ్యక్షుడు ఆర్.బాలకృష్ణ అన్నారు. చెగువేరా వర్ధంతి సందర్భంగా గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్ వద్ద చెగువేరా చిత్ర పటానికి పలు వురు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెరిల్లా పోరాటాన్ని ఉధృతం చేసి ప్రజలను బానిసత్వం నుంచి విముక్తి చేసిన గొప్ప యోధుడు చేగువేరా అని కొనియాడారు. సామాజిక పురోగతికి సోషలిజమే మార్గమన్నారు. క్యూబా దేశంలో విద్య, వైద్యం ఉచితమని, ఈ దేశాన్ని ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. చెగువేరా ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం యువత పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర ఉపాధ్యక్షుడు కాంపల్లి కల్యాణ్, నేతలు అరుణ్, సుశాంత్, ప్రతిమ, ప్రభాకర్, సంజీవ్ పాల్గొన్నారు.

# అవసరానికి వాడుకుని ఆ తర్వాత చంపేశాడు

ఖమ్మం రూరల్, అక్టోబర్ 09 : ఖమ్మం జిల్లా కేంద్రంలో గల నెలలో జరిగిన హత్య కేసును పోలీసులు విజయవంతంగా ఛేధించారు. కేసు వివరాలను గురువారం ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఇతర అధికారులతో కలిసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పరిమి అశోక్ కొంతకాలంగా ఖమ్మం జిల్లాలో నివాసం ఉంటున్నాడు. ఖమ్మం అర్బన్ మండలం పల్లెలో వంగతోట సాగు చేసేవాడు. సాగులో నష్టాలు రావడం, అప్పులపాలు కావడంతో ప్రత్యామ్నాయ వ్యాపారం చేసేందుకు ఖమ్మం వచ్చాడు. ఈ క్రమంలో ఖమ్మం నగర కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయా గా పనిచేసే కొమ్ము నగ్మాతో అశోక్‌కు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త శారీరక సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు గ్రంథాలయం వద్ద అశోక్‌కు పరిచయం అయ్యాడు. కాలక్రమంలో వీరి పరిచయం స్వలింగ సంపర్కానికి దారితీసింది. అశోక్ రూమ్ కు వెంకటేశ్వర్లు తరచూ వచ్చిపోతుండేవాడు. వచ్చిన ప్రతిసారి అశోక్ కు ఆర్థిక సహకారం చేసేవాడు. అయితే ఏక మొత్తంలో ఒకేసారి వెంకటేశ్వర్లును చంపి అతడి వద్ద ఉన్న బంగారం, ఇతర ఆస్తులను చేజిక్కించుకోవాలనే దురుద్దేశ్యంతో అశోక్ కుట్రకు తెరలేపాడు. ఈ క్రమంలో బాలపేటలో తాను వ్యవసాయం చేస్తున్న సమయంలో పరిచయమైన పెంటి కృష్ణయ్య సహకారం తీసుకున్నాడు. వెంకటేశ్వర్లును ఎలా చంపాలి, చంపిన తర్వాత శరీర భాగాలను గుర్తు తెలియని ప్రదేశాల్లో ఎలా వేయాలి అనే అంశాలను యూట్యూబ్‌లో సెర్చ్ చేశాడు. గత నెల 15వ తేదీన వెంకటేశ్వర్లు యాథావిధిగా అశోక్ రూమ్‌కు వచ్చి పడుకున్నాడు. నిద్రలో ఉన్న వెంకటేశ్వర్లును తెల్లవారుజామున అతి కిరాతంగా అశోక్ నరికి చంపాడు. మెడపై పలుమార్లు నరికి తల మొండెం వేరు చేశాడు. ఆ సమయంలో నగ్మాను రూమ్ బయట కాపలాగా ఉంచాడు. శరీరాన్ని ముక్కలుగా నరికిన తర్వాత ఆ భాగాలను ప్లాస్టిక్ కవర్లలో కట్టి కరోనావ్ గిరి ప్రాంతంలో పొదలు, చెత్తలో విసిరేశాడు. ఆ తర్వాత గదిలోని రక్తపు మరకలను శుభ్రపరిచినట్లు విచారణలో తేలిందని ఏసీపీ తెలిపారు. నిందితులు ఏ-1 పరిమి అశోక్, ఏ-2 కొమ్ము నగ్మా, ఏ-3 పెంటి కృష్ణపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.



# రాయవరం బాణసంచా పేలుడుపై దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశం



**అమరావతి, అక్టోబర్ 9:** బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణసంచా పేలుడుపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సమగ్ర దర్యాప్తునకు ఉన్నతస్థాయి కమిటీ నియమిస్తూ సర్కార్ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు గురువారం నాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు కమిటీని నియమించింది. దర్యాప్తు కమిటీ సభ్యుడుగా ఐ.జి. ఆకే రవికృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.రాయవరంలోని బాణ సంచా తయారీ కేంద్రంలో పేలుడికి కారణాలను అన్వేషించాలని ఆదేశాల్లో వెల్లడించింది. దుర్ఘటనకు బాధ్యులు ఎవరో తేల్చాలని తెలిపింది. ఈ తరహా ఘటనలు జరగకుండా నివారణ చర్యలు సిఫార్సు చేయాలని ఆదేశించింది. వారంలోగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది. విచారణ కమిటీకి సహకరించాలని కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీకి ప్రభుత్వం ఆదేశించింది.

# చిత్తూరులో టీడీపీ నిరసన నారాయణ స్వామిని అరెస్ట్ చేయాలంటూ



**చిత్తూరు, అక్టోబర్ 9:** జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్తూరు పార్లమెంట్ టీడీపీ నాయకులు (బుధవారం) నిరసనకు దిగారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి మంటల ఘటనపై తెలుగుదేశం నేతలు నిరసనకు దిగారు. గాంధీ విగ్రహం దగ్గర్నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, "చుడ " ఛైర్మన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరుగుతోంది.అంబేద్కర్ విగ్రహానికి మంటలు ఘటనలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి హస్తం ఉందంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. స్థానిక బొమ్మయపల్లి సర్పంచ్ గోవిందయ్య ఆడిన డ్రామాలో టీడీపీని బలి చేయాలని చేసిన ప్రయత్నం బెడిసి కొట్టి చివరకు అతనే అరెస్టయ్యాడని తెలుగు తమ్ముళ్లు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటించి దళితుల గుండెలను బద్దలు చేసిన వైసీపీ.. భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టై రిమాండ్‌లో ఉన్న గోవిందయ్యకు సహకరించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని వెంటనే అరెస్టు చేయాలంటూ టీడీపీ శ్రేణులు డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్ స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది . రేపటి నుంచి వైద్య సేవ ట్రస్టు కింద వైద్యం అందించే అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలను నిలిపివేయనున్నట్లు అసోసియేషన్ ప్రకటించింది. అసోసియేషన్ ప్రకటన ప్రకారం, తమకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల గత్యంతరం లేక ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. పలుమార్లు ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని, మంత్రి సత్యకుమార్ యాదవ్ అసెంబ్లీలో బకాయిలు విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. నిర్వహణ ఖర్చులు పెరిగిపోయినా, ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఆసుపత్రులు నష్టపోతున్నాయని పేర్కొంది. ఇక రేపటి నుంచి అన్ని రకాల వైద్య సేవలు నిలిపివేయక తప్పదని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. ప్రజలు ఇబ్బందులు పడుతారని, ఆసుపత్రులు సేవలు ఆపవద్దని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రూ. 2,500 కోట్ల బకాయిలు ఉంచిందని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ఆసుపత్రులు ఎదుర్కొంటున్న కష్టాలు ప్రభుత్వానికి తెలుసన్న మంత్రి, ఈ అంశంపై ఈరోజే సీఎం చంద్రబాబును కలిసి చర్చిస్తామన్నారు.

# ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యం రైతులకు వివరించండి



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రీయ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.రైతు సేవా కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-ఓరియంటేషన్ ప్రక్రియ ద్వారా ఆ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు.భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# మాటిస్తున్నా ఉప్పాడలో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తా: పవన్



**కాకినాడ:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడమత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ. 20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొం దిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌అన్నారు. కొద్దిరోజుల క్రితం ఉప్పాడలో మత్స్యకారులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. పరిశ్రమల వ్యర్థాలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని.. ప్రభుత్వం ఆదుకోవాలని ధర్నా చేపట్టారు. ఈ నిరసనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ మత్స్యకారుల సమస్యలను పరిష్కరిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఓ కమిటీని నియమించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తాను కూడా కాకినాడవచ్చి మత్స్యకారులతో సమావేశమవుతానని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు గురువారం పవన్ కాకినాడ వచ్చారు.

# కేబినెట్ భేటీకి సన్నద్ధం కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్



**అమరావతి, అక్టోబర్ 9:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం (శుక్రవారం) ఉదయం 10:30 గంటలకు ప్రారంభంకానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన జరగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దేశ చరిత్రలోనే ఏపీలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి కేబినెట్ ఆమోదం తెలుపనుంది. రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రేపటి కేబినెట్ సమావేశంలో రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడనుంది. 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.అలాగే అమరావతిలో రూ.212 కోట్లతో నిర్మించనున్న గవర్నర్ నివాసం రాజ్‌భవన్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరుగనుంది. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు ఆమోదించనుంది కేబినెట్. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి.. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టిఫైడ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులకు కేబినెట్ ఓకే చెప్పనుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా సీఆర్డీఏ వ్యవహరించేలా ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంది.అంతేకాకుండా.. హ్యాపీ నెస్ట్, ఏపీ ఎన్నార్టీ ప్రాజెక్టులకు చెందిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజును మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోదించే ఛాన్స్ ఉంది. కొండవీడు వాగు సమీపంలో నీటి ప్రవాహాల కోసం 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి ఆమోదం తెలపనుంది కేబినెట్. పలు సంస్థలకు భూ కేటాయింపులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది.

# త్వరలోనే ఆర్డీటీపై పాజిటివ్ వార్త: మంత్రి పయ్యావుల



**అనంతపురం, అక్టోబర్ 9:** జీఎస్టీ తగ్గింపు ఫలాలు సామాన్యులకు చేరాలని జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం నాడు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించామని తెలిపారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ.18 వేలు నుంచి 20 వేలు ఆదా అవుతోందన్నారు. రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా మాట్లాడారని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ అంశంపై కేంద్రమంత్రి అమిత్ షా తో మాట్లాడారని.. పేదలకు మంచి చేస్తున్న ఆర్డీటీ గురించి త్వరలో మంచి వార్త వింటారని చెప్పారు.జగన్ మోహన్ రెడ్డి చీప్ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. మెరుగైన సేవలు కోసమే పీపీపీ మోడల్ అని స్పష్టం చేవారు. ప్రపంచం ఓ వైపు పోతుంటే జగన్.. ఏపీని వెనక్కి లాగాలని చూస్తున్నారని విమర్శించారు. ఊరందరిదీ ఓ దారి అయితే ఉలిపిరికట్టది ఓ దారి అన్న చందంగా జగన్ తీరు ఉందంటూ మంత్రి ఎద్దేవా చేశారు.అంతుకు ముందు.. సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగంగా మెడికల్ షాపుల్లో ధరలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. మెడికల్ షాపుల్లో గతం కంటే తగ్గిన ధరలను మంత్రి కేశవ్ చూపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలను ఎక్కడ ప్రైవేటీకరణ చేయడం లేదన్నారు. పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయడం కోసం మరింత మెరుగైన సేవలు అందించడానికి ఈ ప్రయత్నమన్నారు. చీప్ పాలిటిక్స్ చేయడం జగన్ మార్చుకోవాలని.. పీపీపీ మోడల్ అనేది సరైన నిర్ణయమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన అనేది సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగమని మంత్రి పయ్యవుల కేశవ్ పేర్కొన్నారు.

# మైనారిటీల్లో వెలుగులు, మార్పులకు కారణం ప్రధాని



**విజయవాడ, అక్టోబర్ 9:** మైనారిటీ మోర్చాలో బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేశారని మంత్రి సత్యకుమార్ యాదవ్‌అన్నారు. గురువారం నాడు బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా సయ్యద్ భాషా ప్రమాణ స్వీకారోత్సవ సభలో మంత్రి మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాలుగా మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులుగా బాజీ బీజేపీ పార్టీ సిద్ధాంతాలని ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. అలా గే సోదరులు సయ్యద్ బాషా కూడా పార్టీలో చురుగ్గా పని చేస్తూ విస్తృత స్థాయిలో పని చేస్తారని ఆశిస్తున్నామన్నారు. గతంలో మైనారిటీ వారి పరిస్థితి ఏవిధంగా ఉండేదో ప్రస్తుతం ఏవిధంగా ఉందో తెలుస్తోందని మంత్రి వెల్లడించారు. మైనారిటీ వర్గాల వారికీ సమాజంలో సమాన ప్రాతినిధ్యం కలిగేలా బీజేపీ కృషి చేసిందని చెప్పుకొచ్చారు.కులం మతం చూడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి కుళాయి నీరుని అందిస్తుందన్నారు. ఆ విధంగా ప్రధాని మోదీ అనేక సంక్షేమ పథకాలను కులం మతం చూడకుండా పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. మైనారిటీ పిల్లల చదువు దగ్గర నుంచి ఉద్యోగాలు, పెళ్లి చేసే వరకు ఇలా అనేక సంక్షేమ పథకాలని మైనారిటీ వర్గాల వారికి ఎన్డీఏ ప్రభుత్వం కలిపిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు మైనారిటీ వర్గాల వారిని కేవలం ఓటు బ్యాంక్ వరకు మాత్రమే చూశారని.. కానీ బీజేపీ ప్రభుత్వం మాత్రం వారి అభ్యున్నతికి అభివృద్ధికి కృషి చేసిందన్నారు. దేశంలో ఉన్న ప్రజలందరినీ కాపాడుకోవాలనే ఉద్దేశంతో ప్రధాని మోదీ పని చేస్తున్నారని మంత్రి చెప్పారు.భర్త వదిలేస్తే వారి పరిస్థితి రోడ్డు మీద పడకుండా మైనారిటీ వారికి ప్రధాని మోదీ కుటుంబ పెద్దగా బాధ్యత తీసుకున్నారన్నారు. ముస్లిమ్స్ మైనారిటీ జీవితాల్లో ప్రధాని మోదీ వెలుగులు, మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ దేశంలో ప్రధాని మోదీ బాధ్యతలు తీసుకున్న దగ్గర నుంచి కులం మతం చూడకుండా ఒక సేవకుడిలా మాత్రమే పని చేశారని కొనియాడారు. అక్క చెల్లెల్ల ఆత్మ గౌరవం నిలబెట్టేలా ఇంటింటికి మరుగు దొడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులుగా బాషా.. బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుకుంటున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రతీ అంశాలను అమలు చేసిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# జగన్‌పై దళిత సంఘాల ఆగ్రహం పర్యటన అడ్డుకుంటామంటూ



**అమరావతి:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనకు దళిత సంఘాల నుంచి నిరసన సెగ తగిలింది. డాక్టర్ సుధాకర్ కుటుంబానికి జగన్ క్షమాపణలు చెప్పాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. క్షమాపణలు చెప్పకపోతే జగన్ పర్యటనను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. డాక్టర్ సుధాకర్ కు అవమానం జరిగిందంటూ నర్సీపట్నంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మాస్క్ ఇవ్వలేని వాళ్లు..మెడికల్ కాలేజీలపై మాట్లాడటమా అంటూ దళిత సంఘాల నేతలు జగన్ ను ప్రశ్నిస్తున్నారు. మొత్తంగా మాజీ సీఎం జగన్ నర్సీపట్నం పర్యటనపై ఆసక్తి నెలకొంది.ఇక జగన్ నర్సీపట్నం పర్యటన విషయానికి వస్తే... వైసీపీ ప్రభుత్వం నిర్మించిన నర్సీపట్నం మెడికల్ కాలేజీని ఆయన సందర్శించనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు లేదా అమ్మేయడానికి ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జగన్ ఈ పర్యటన చేపట్టినట్లు వైసీపీ వర్గాలు తెలిపాయి.జగన్ పర్యటనకు పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్తు వైద్యుడు సుధాకర్‌ను వేధింపులకు గురిచేశారని, తీవ్ర మనస్తాపానికి గురై దళిత మేధావి సుధాకర్ ఆత్మహత్య చేసుకున్నాడని దళిత నాయకులు ఆరోపించారు. ఒక దళిత మేధావికి జగన్‌రెడ్డి చేసిన సన్మానం, జగన్‌రెడ్డి ప్రభుత్వంతో పోరాడి అలసిపోయి ఆగిన దళిత గుండె అంటూ డాక్టర్ సుధాకం ఫొటోలతో ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. జగన్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.నర్సీపట్నం నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ జాతీయ, రాష్ట్ర హైవేలపై గుమిగూడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు. ఇటీవల తమిళనా డులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘట నను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. జగన్ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల మార్గదర్శకాలను నిర్వాహకులు పాటించాల న్నారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కుంటే నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రజలందరూ పోలీస్ శాఖ సూచనలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి, శాంతి భద్రతలను కాపాడటంలో భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.

# భారత క్రికెట్‌లో గంభీర్ దుమారం



ఆస్ట్రేలియాలో జరిగే పర్యటనకు భారత వన్డే జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మను తొలగించడం.దేశ క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు టీ20లకు, టెస్ట్‌లకు ఇప్పటికే వీడ్కోలు పలికిన టీమిండియా దిగ్గజ ద్వయం రోహిత్-కోహ్లీని వన్డేల నుంచీ తప్పించాలన్న కుట్ర జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే రోహిత్‌ను వన్డే జట్టు సారథ్య బాధ్యతల నుంచి తొలగించారనేది కొందరి వాదన. రెండు ఫార్మాట్లనుంచి రోహిత్, కోహ్లీ తప్పుకొనేలా చేయడంతోపాటు మిగిలిన వన్డేల నుంచీ వారు వైదొలగేలా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కుట్ర పన్నుతున్నాడని రో-కో అభిమానులు దుయ్యబడుతున్నారు. అలాగే ఈ ఇద్దరు గొప్ప క్రికెటర్ల కెరీర్‌లకు పొమ్మనలేక పొగబెడుతున్నాడని గంభీర్‌పై మాజీ ఆటగాడు మనోజ్ తివారీ ధ్వజమెత్తడం కీలక తాజా పరిణామం. మరోవైపు ముంబైలో జరిగిన సియెట్ క్రికెట్ అవార్డుల కార్యక్రమంలో రోహిత్ శర్మ చేసిన వ్యాఖ్యలు కూడా చర్చకు దారి తీశాయి. చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు టైటిల్ గెలిచేందుకు గత కోచ్ రాహుల్ ద్రవిడ్ ముందుచూపు, అతడి కోచింగ్ నైపుణ్యాలే కారణమని రోహిత్ స్పష్టంజేశాడు. దాంతో..టీమిండియా చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలవడంలో గంభీర్ పాత్ర లేదని తమ స్టార్ తేల్చేశాడని రోహిత్ ఫ్యాన్స్ అంటున్నారు.గంభీర్ తీరుతో వివాదాలు: మనోజ్ తివారీమాజీ ఆటగాడు మనోజ్ తివారీ చేసిన వ్యాఖ్యలు కూడా సంచలనం సృష్టించాయి. 'గంభీర్ కోచ్ అయ్యాకనే ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న అశ్విన్ అర్ధంతరంగా కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. రోహిత్, కోహ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌నుంచి రిటైర్ అయ్యారు. రోహిత్, కోహ్లీ, అశ్విన్‌లకు ప్రస్తుత కోచ్ కంటే చాలా పేరు ప్రఖ్యాతులున్నాయి. జట్టుకు నచ్చని విషయాలను సీనియర్లు వ్యతిరేకిస్తారనే ఉద్దేశంతోనే వారు జట్టులో లేకుండా కోచ్ చూసుకుంటున్నాడు. 2027 వన్డే వరల్డ్ కప్ జట్టులో రో-కో లేకపోతే అది గంభీర్ చెత్త నిర్ణయం అవుతుంది' అని మనోజ్ వ్యాఖ్యానించాడు.ఏకమైన రో-కో ఫ్యాన్స్‌గంభీర్‌కు వ్యతిరేకంగా రోహిత్, విరాట్ అభిమానులు రోహిత్, కోహ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌నుంచి రిటైర్ ఒక్కటయ్యారు. తన అహంకారాన్ని సంతృప్తి పరుచుకొనేందుకు తమ స్టార్లిద్దరి కెరీర్‌లను గంభీర్ నాశనం చేశాడని దుయ్యబడుతున్నారు. జట్టునుంచి గౌరవ మర్యాదలు పొందలేని అతడు సీనియర్ ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకున్నాడని ఆరోపిస్తున్నారు. గంభీర్ వల్లే తమ స్టార్లకు ఈ పరిస్థితి ఏర్పడిందని రో-కో ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

# టెస్టు ర్యాంకింగ్స్ సిరాజ్, జడేజాకు అత్యుత్తమ రేటింగ్ పాయింట్లు




టీమిండియా ప్లేయర్లు మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తమ కెరీర్‌లో అత్యుత్తమ టెస్టు రేటింగ్ పాయింట్లు సాధించారు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో అదరగొట్టిన వీరిద్దరూ బుధవారం ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో తమ స్థానాలను మెరుగుపర్చుకున్నారు. విండీస్‌తో మొదటి టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఏడు వికెట్లు పడగొట్టిన సిరాజ్ (718 పాయింట్లు) మూడు స్థానాలు ఎగబాకి 12వ స్థానానికి చేరుకున్నాడు. సిరాజ్ కు టెస్టు కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ పాయింట్లు ఇవే. జస్‌ప్రీత్ బుమ్రా టాప్ లో కొనసాగుతున్నాడు. స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ ఏడు స్థానాలు ఎగబాకి 21 ర్యాంకులో నిలిచాడు.మరోవైపు బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా(644 పాయింట్లు) కెరీర్‌లో ఉత్తమ రేటింగ్ పాయింట్లు అందుకున్నాడు. జడ్డూ ఆరు స్థానాలు మెరుగై 25వ స్థానానికి ఎగబాకాడు. విండీస్‌పై జడేజా తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ (104లి) చేసిన సంగతి తెలిసిందే. అలానే కేఎల్ రాహుల్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 35వ స్థానానికి చేరుకున్నాడు. బ్యాటింగ్ విభాగంలో ఇంగ్లాండ్ ప్లేయర్ జో రూట్ నంబర్ వన్ ర్యాంక్‌లో కొనసాగు చరీ (104లి) చేసిన సంగతి తెలిసిందే. అలానే తున్నాడు. యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు దిగజారి ఏడో ర్యాంక్‌కు పడిపోగా.. రిషభ్ పంత్, శుభ్‌మన్ గిల్ వరుసగా 8, 13 స్థానాల్లో నిలిచారు. ఆల్‌రౌండర్ల విభాగంలో జడేజా టాప్‌లో ఉండగా.. వాషింగ్టన్ సుందర్ నాలుగు స్థానాలు మెరుగై 11 స్థానంలో నిలిచాడు.

# కెప్టెన్‌గా తెలుగు కుర్రాడు తిలక్ వర్మ!




ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టును టీమిండియా స్టార్ ప్లేయర్, తెలుగు తేజం తిలక్ వర్మ నడిపించనున్నాడు. ఢిల్లీతో ఈనెల15 నుంచి ప్రారంభమయ్యే రంజీ మ్యాచ్ కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెలెక్షన్ కమిటీ బుధవారం 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఇటీవలే ఆసియా కప్ లో అదరగొట్టిన తిలక్ వర్మను కెప్టెన్‌గా నియమించింది. అతనికి రాహుల్ సింగ్ వైస్ కెప్టెన్ వ్యవహరించనున్నాడు.ఈ రంజీ ట్రోఫీకి టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ దూరంగా ఉన్నాడు. ఆస్ట్రేలియా టూర్, దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌ల నేపథ్యంలో రంజీ ట్రోఫీకి సిరాజ్ దూరంగా ఉన్నాడు. ఇక హైదరాబాద్ జట్టు విషయానికి వస్తే.. సీవీ మిలింద్, తన్మయ్ అగర్వాల్, అభిరత్ రెడ్డి, హిమ తేజ, తనయ్ త్యాగరాజన్, రోహిత్ రాయుడు, నిశాంత్, అనికేత్ రెడ్డి, కార్తికేయ, అలీ కాచి డైమండ్, రాహుల్ రాదేశ్ ఎంపికయ్యారు. నితీష్ రెడ్డి, సాయి ప్రజ్ఞయ్ రెడ్డి, రక్షన్ రెడ్డి, నితీష్ కనాలా, మిఖిల్ జైస్వాల్ స్టాండ్ బైలుగా ఎన్నికయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టీ20ల సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపికయ్యాడు. ఈ క్రమంలో అతను రెండో రంజీ మ్యాచ్‌కు దూరం కానున్నాడు.

# 16 గంటల్లో ట్రిపుల్ సెంచరీ




టెస్ట్ క్రికెట్ చరిత్రలో అనేక ప్రత్యేకమైన రికార్డులు నమోదవుతుంటాయి. ఆస్ట్రేలియా దిగ్గజం డాన్ బ్రాడ్‌మాన్ నుంచి భారత జట్టు దిగ్గజ ఆటగాళ్ళు సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్ వరకు అందరూ చరిత్ర సృష్టించారు. గవాస్కర్, సచిన్‌లను లిటిల్ మాస్టర్స్‌గా పేరుగాంచారు. ఇద్దరూ టెస్ట్ మ్యాచ్‌లలో 10,000 కంటే ఎక్కువ పరుగులు సాధించారు. ఒకప్పుడు, సునీల్ గవాస్కర్ రెండు దశాబ్దాలకు పైగా టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు, అత్యధిక సెంచరీల రికార్డును కలిగి ఉన్నాడు. టెస్ట్ పరుగులలో 10,000 మార్కును చేరుకున్న మొదటి బ్యాట్స్‌మన్ కూడా ఆయనేప్రమాదకరమైన బౌలర్ల యుగంలో.దీనికి తోడు, గవాస్కర్ ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, బౌన్సీ వికెట్లపై అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లపై హెల్మెట్ లేకుండా ఆడాడు. ఇది అతన్ని తనంతట తానుగా ఒక లెజెండ్‌గా మార్చింది. ఆ సమయంలో ఆట బౌలర్ల వైపు ఎక్కువగా పక్షపాతంతో ఉండేదని గుర్తుంచుకోవడం ముఖ్యం.1971, 1987 మధ్య గవాస్కర్ భారత జట్టు తరపున 125 టెస్టులు ఆడాడు. అతను పదవీ విరమణ చేసిన సమయంలో ప్రపంచంలోనే అత్యుత్తమ టెస్ట్ ఓపెనర్‌గా, చాలా మంది దిగ్గజ టెస్ట్ బ్యాటర్‌గా పేరుగాంచాడు. కాలక్రమేణా అతని రికార్డులు బద్దలయ్యాయి. కానీ అతను విజయానికి ప్రమాణాన్ని నిర్దేశించాడు.గవాస్కర్ కంటే ముందు పాకిస్తాన్‌లో సరిహద్దు అవతల ఒక దిగ్గజ బ్యాట్స్‌మన్ ఉండేవాడు. ఆ దిగ్గజం తనదైన శైలిలో పేరు తెచ్చుకున్నాడు. అతని పేరు హనీఫ్ మొహమ్మద్. హనీఫ్ 55 టెస్ట్ మ్యాచ్‌ల్లో 43.5 సగటుతో 3915 పరుగులు చేశాడు. 12 సెంచరీలు చేశాడు.

# ఒడిదుడుకుల్లో సూచీలు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




బుధవారం నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం లాభాలతో ప్రారంభమయ్యాయి. ఫైనాన్సియల్ రంగంలో అమ్మకాలు సూచీలకు నెగిటివ్‌గా మారాయి. దీంతో సూచీలు లాభనష్టాలతో దోబూచులాడుతున్నాయి. ఒక దశలో 82 వేల మార్క్ దాటిన సెన్సెక్స్ మళ్లీ కిందకు దిగి వచ్చింది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాల్లో కదలాడుతున్నాయి. బుధవారం ముగింపు (81, 773)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 130 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో వంద పాయిట్లు ఆర్జించి 82 వేల మార్క్‌ను దాటింది. అయితే కాసేపటికే ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 55 పాయింట్ల లాభంతో 81, 829 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 37 పాయింట్ల లాభంతో 25, 083 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, అరబిందో ఫార్మా, లూపిన్, ప్రెస్టేజ్ ఎస్టేట్, టాటా స్టీల్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఇన్ఫోఎడ్జ్, యూనో మిండా, పీబీ ఎమొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 327 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 35 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.78గా ఉంది.

# మీ బ్యాంకు అకౌంట్లో ఎంత డిపాజిట్ చేసుకోవచ్చు



ఎప్పుడైనా బ్యాంకు ఖాతాలో ఎంత డబ్బునైనా జమ చేయవచ్చా అని ప్రజలు తరచుగా ఆలోచిస్తారు. వివాహం, ఆస్తి ఒప్పందం, వ్యాపార చెల్లింపు లేదా అత్యవసర పరిస్థితి కోసం ఎవరైనా పెద్ద మొత్తంలో నగదు అందుకున్నప్పుడు ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది. అయితే, మీరు బ్యాంకులో ఒక నిర్దిష్ట పరిమితికి మించి నగదు జమ చేస్తే, మీరు ఆదాయపు పన్ను శాఖ పరిశీలనకు లోనవుతారు. అందు వల్ల బ్యాంకు నగదు డిపాజిట్ నియమాలను స్పష్టంగా అర్థం చేసుకోవడం ముఖ్యం.పొదుపు ఖాతాలో నగదు డిపాజిట్ పరిమితి: మీరు పొదుపు ఖాతాలో డబ్బు జమ చేస్తుంటే, మొత్తం ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు) రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు జమ చేస్తే ఆదాయపు పన్ను శాఖ పరిశీలిస్తుంది. అంటే మీరు ఒక సంవత్సరంలో పొదుపు ఖాతాలో (పొదుపు ఖాతా నగదు డిపాజిట్ పరిమితి) రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ జమ చేస్తే, బ్యాంకు ఈ సమాచారాన్ని పన్ను శాఖతో పంచుకుంటుంది.పొదుపు ఖాతాలో నగదు డిపాజిట్ పరిమితి: మీరు పొదుపు ఖాతాలో డబ్బు జమ చేస్తుంటే, మొత్తం ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు) రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు జమ చేస్తే ఆదాయపు పన్ను శాఖ పరిశీలిస్తుంది. అంటే మీరు ఒక సంవత్సరంలో పొదుపు ఖాతాలో (పొదుపు ఖాతా నగదు డిపాజిట్ పరిమితి) రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ జమ చేస్తే, బ్యాంకు ఈ సమాచారాన్ని పన్ను శాఖతో పంచుకుంటుంది. కరెంట్ ఖాతాలకు ప్రత్యేక పరిమితి: ఈ పరిమితి కరెంట్ ఖాతాలు లేదా వ్యాపార ఖాతాలకు ఎక్కువ. ఒక సంవత్సరంలో రూ.50 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్లు కూడా ఆదాయపు పన్ను పరిశీలనకు లోబడి ఉంటాయి. మీరు ఒక వ్యాపారవేత్త అయితే, తరచుగా పెద్ద మొత్తంలో నగదు జమ చేస్తుంటే లావాదేవీల పూర్తి రికార్డును ఉంచండి. రుజువును భద్రపరచండి.కరెంట్ ఖాతాలకు ప్రత్యేక పరిమితి: ఈ పరిమితి కరెంట్ ఖాతాలు లేదా వ్యాపార ఖాతాలకు ఎక్కువ. ఒక సంవత్సరంలో రూ.50 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్లు కూడా ఆదాయపు పన్ను పరిశీలనకు లోబడి ఉంటాయి. మీరు ఒక వ్యాపారవేత్త అయితే, తరచుగా పెద్ద మొత్తంలో నగదు జమ చేస్తుంటే లావాదేవీల పూర్తి రికార్డును ఉంచండి. రుజువును భద్రపరచండి. మీరు ఒకేసారి ఎంత నగదు డిపాజిట్ చేయవచ్చు?: బ్యాంకు ద్వారా నగదు డిపాజిట్లకు ఎటువంటి పరిమితి లేదు. మీరు ఒకేసారి రూ.2 లక్షలు లేదా రూ.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. అయితే, మొత్తం పెద్దదిగా ఉండి మీ ఆదాయం లేదా మూలం అస్పష్టంగా ఉంటే పన్ను శాఖ మిమ్మల్ని ప్రశ్నించవచ్చు.మీరు ఒకేసారి ఎంత నగదు డిపాజిట్ చేయవచ్చు?: బ్యాంకు ద్వారా నగదు డిపాజిట్లకు ఎటువంటి పరిమితి లేదు. మీరు ఒకేసారి రూ.2 లక్షలు లేదా రూ.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. అయితే, మొత్తం పెద్దదిగా ఉండి మీ ఆదాయం లేదా మూలం అస్పష్టంగా ఉంటే పన్ను శాఖ మిమ్మల్ని ప్రశ్నించవచ్చు.రూ.2 లక్షలకు పైగా డిపాజిట్లకు పాన్ తప్పనిసరి: మీరు ఒకేసారి రూ.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు జమ చేస్తే మీరు మీ పాన్ నంబర్‌ను అందించాలి. పాన్ లేకుండా బ్యాంక్ రూ.2 లక్షలకు మించి నగదును అంగీకరించదు. రూ.2 లక్షలకు పైగా డిపాజిట్లకు పాన్ తప్పనిసరి: మీరు ఒకేసారి రూ.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు జమ చేస్తే మీరు మీ పాన్ నంబర్‌ను అందించాలి. పాన్ లేకుండా బ్యాంక్ రూ.2 లక్షలకు మించి నగదును అంగీకరించదు. సరళంగా చెప్పాలంటే, రూ.2 లక్షలకు మించి నగదు జమ చేసేటప్పుడు పాన్ నంబర్ అందించడం తప్పనిసరి. ఒక సంవత్సరంలో పొదుపు ఖాతాలో రూ.10 లక్షలకు పైగా, కరెంట్ ఖాతాలో రూ.50 లక్షలకు పైగా డిపాజిట్లు చేస్తే ఆదాయపు పన్ను శాఖకు నివేదిక అందుతుంది. దీనిని నివారించడానికి ఉంచండి.సరళంగా చెప్పాలంటే, రూ.2 లక్షలకు మించి నగదు జమ చేసేటప్పుడు పాన్ నంబర్ అందించడం తప్పనిసరి. ఒక సంవత్సరంలో పొదుపు ఖాతాలో రూ.10 లక్షలకు పైగా, కరెంట్ ఖాతాలో రూ.50 లక్షలకు పైగా డిపాజిట్లు చేస్తే ఆదాయపు పన్ను శాఖకు నివేదిక అందుతుంది. దీనిని నివారించడానికి లావాదేవీల పూర్తి రికార్డును ఉంచండి.నియమాలు తెలుసుకోండి.. లేకుంటే జరిమానా: మీరు నిర్దేశించిన పరిమితికి మించి నగదు జమ చేసి, దాని మూలాన్ని వివరించడంలో విఫలమైతే, ఆదాయపు పన్ను శాఖ మీకు నోటీసు జారీ చేయవచ్చు. ఇది జరిమానా, మరిన్ని సమస్యలకు దారితీయవచ్చు. అందుకే వీలైనంత ఎక్కువగా డిజిటల్ చెల్లింపులను ఉపయోగించండి. ఏవైనా నగదు లావాదేవీల రికార్డును ఉంచండి. మీరు ఎప్పుడైనా పెద్ద మొత్తంలో నగదు జమ చేయాలని ఆలోచిస్తుంటే ఈ నియమాలను గుర్తుంచుకోండి.నియమాలు తెలుసుకోండి.. లేకుంటే జరిమానా: మీరు నిర్దేశించిన పరిమితికి మించి నగదు జమ చేసి, దాని మూలాన్ని వివఅందించాలి. పాన్ లేకుండా బ్యాంక్ రూ.2 రించడంలో విఫలమైతే, ఆదాయపు పన్ను శాఖ మీకు నోటీసు జారీ చేయవచ్చు. ఇది జరిమానా, మరిన్ని సమస్యలకు దారితీయవచ్చు. అందుకే వీలైనంత ఎక్కువగా డిజిటల్ చెల్లింపులను ఉపయోగించండి. ఏవైనా నగదు లావాదేవీల రికార్డును ఉంచండి. మీరు పెద్ద నగదు జమ చేయాలని ఆలోచిస్తుంటే ఈ నియమాలను గుర్తుంచుకోండి.

# మీరు బంగారం కొనుగోలు చేసినా



బంగారం, వెండి తమ పెట్టుబడిదారులను ధనవంతులుగా చేశాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం 65% రాబడిని ఇచ్చింది. వెండి 75% రాబడిని ఇచ్చింది. 2024 లో బంగారం, వెండి పెట్టుబడిదారులకు బంపర్ రాబడిని ఇచ్చింది. 2023లో బంగారం ధర 10 గ్రాములకు రూ.65,000. ఇప్పుడు అది 10 గ్రాములకు రూ. 1,24,000 వరకు పెరిగింది. అటువంటి పరిస్థితిలో మీరు బంగారం అమ్మడం ద్వారా డబ్బు సంపాదించాలనుకుంటే, మీరు పన్ను నియమాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీరు బంగారు ఆభరణాలు, , బంగారు లేదా బంగారు మ్యూచువల్ ఫండ్ అమ్మడం ద్వారా డబ్బు సంపాదిస్తున్నట్లయితే పన్ను నియమాలు ప్రతిదానికీ భిన్నంగా ఉంటాయి. మీరు ఎక్కడ ఎంత పన్ను చెల్లించాల్సి ఉంటుందో తెలుసుకుందాం.బంగారం కొనడం, అమ్మడంపై ఎంత పన్ను ఉంటుంది?మీరు బంగారం కొనుగోలు చేసినప్పుడు ఆదాయపు పన్ను ఉండదు. అయితే బంగారం కొనుగోలుపై 3% జీఎస్టీ, తయారీ ఛార్జీలపై 5% జీఎస్టీ ఉంటుంది. మరోవైపు, మీరు బంగారాన్ని అమ్మినప్పుడు మీరు ఆదాయపు పన్ను చెల్లించాలి. జూలై 23, 2024 నుండి అమలులోకి వచ్చే ఆర్థిక చట్టం 2024 ద్వారా చేసిన సవరణల కారణంగా భౌతిక బంగారం, ఇతర రకాల బంగారం అమ్మకంపై లాభాలకు పన్ను గణనీయంగా మారిందని గమనించాలి. ఒక ముఖ్యమైన మార్పు ఏమిటంటే బంగారు ఆభరణాలు, బంగారు లు, బంగారు మ్యూచువల్ ఫండ్‌లు లేదా ల నుండి వచ్చే లాభాలు ఇండెక్సేషన్ ప్రయోజనాలకు లోబడి ఉండవు.బంగారు ఆభరణాలు, నాణేలు అమ్మకం ద్వారా వచ్చే ఆదాయంపై పన్ను:మీరు బంగారు ఆభరణాలు లేదా నాణేలను 24 నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం కలిగి ఉంటే మీరు స్వల్పకాలిక మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటారు. ఇది మీ ఆదాయ పన్ను స్లాబ్ ప్రకారం విధిస్తారు. అయితే హోల్డింగ్ వ్యవధి 24 నెలలు దాటితే, 12.5% ??ఫ్లాట్ పన్ను రేటు విధిస్తారు. విక్రేతకు ఇండెక్సేషన్ ప్రయోజనాలు లభించవు.ఈటీఎఫ్‌లు, గోల్డ్ మ్యూచువల్ ఫండ్ల నుండి వచ్చే ఆదాయాలపై పన్ను:గోల్డ్ ఈటీఎఫ్‌లు, గోల్డ్ మ్యూచువల్ ఫండ్‌ల హోల్డింగ్ వ్యవధి 12 నెలల కంటే తక్కువ లేదా సమానంగా ఉంటే లాభాలపై %ూజ+% పన్ను విధిస్తారు. అలాంటి సందర్భంలో పన్ను చెల్లింపుదారులు వారి ఆదాయపు పన్ను స్లాబ్ రేట్ల ప్రకారం వారి ఆదాయాలపై పన్ను విధిస్తారు. అయితే హోల్డింగ్ వ్యవధి 12 నెలలు దాటితే లాభాలపై ఇండెక్సేషన్ ప్రయోజనాలు లేకుండా 12.5% ??రేటుతో పన్ను విధిస్తారు.సావరిన్ గోల్డ్ బాండ్ల నుండి వచ్చే లాభాలపై పన్ను:పెట్టుబడిదారుడు ని మెచ్యూరిటీ వరకు కలిగి ఉంటే లాభంపై ఆదాయపు పన్ను ఉండదు. అయితే మెచ్యూరిటీకి ముందు స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా సెకండరీ మార్కెట్లో ఎస్‌జీబీని విక్రయిస్తే, విక్రేత తప్పని సరిగా చెల్లించాలి. హోల్డింగ్ వ్యవధి 12 నెలల కంటే తక్కువ లేదా సమానంగా ఉంటే లాభం స్లాబ్ రేట్ల ప్రకారం పన్ను విధిస్తారు. హోల్డింగ్ వ్యవధి 12 నెలల కంటే ఎక్కువగా ఉంటే, లాభంపై 12.5 విధింపు ఉంటుంది. ఇండెక్సేషన్ ప్రయోజనం లభించదు.


మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98

శుక్రవారం,
అక్టోబర్ 10, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# 22 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకున్న నయనతార




టాలీవుడ్‌కి చంద్రముఖి సినిమాతో పరిచయమైన తర్వాత, అతి తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన నయనతార గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్, ప్రభాస్, ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఈ లేడీ సూపర్‌స్టార్, ప్రస్తుతం తమిళం, హిందీ సహా పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు పొందింది. గతేడాది షారుక్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నయన్, బాక్సాఫీస్ వద్ద భారీ విజయం అందుకొని తన మార్కెట్‌ను పెంచుకుంది. తాజాగా నయనతార తన సినీ జీవితంలో మైలురాయిని అందుకుంది. సినీ ఇండస్ట్రీకి వచ్చి 22 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె ఒక ఎమోషనల్ నోట్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మొదటిసారి కెమెరా ముందు వచ్చి నేటికి 22 ఏళ్లు. సినిమాలే నా ప్రపంచం అవుతాయని ఎప్పుడూ ఊహించలేదు. తెలియకుండానే ఇండస్ట్రీలోకి వచ్చాను. కానీ ప్రతి షాట్, ప్రతి ఫ్రేమ్, ప్రతి నిశ్శబ్దం నన్ను మార్చేశాయి. ధైర్యాన్ని ఇచ్చాయి. నన్ను నేను గా మార్చాయి. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అంటూ నయన్ చాలా ఎమోషనల్‌గా రాసుకొచ్చింది. ఈ పోస్టు సోషల్ మీడియాలో భారీగా వైరల్ అవుతోంది. అభిమానులే కాకుండా, సినీ సెలబ్రిటీలు కూడా ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు. ప్రస్తుతం నయనతార తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఓ సినిమా చేస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి "మన శంకర వరప్రసాద్ గారు" అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇది ఒక ఫ్యామిలీ, కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతోంది. 2026 సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా నుండి ఇటీవల విడుదలైన "మీసాల పిల్లా" పాట సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రీల్స్‌లో తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ హైప్‌ని బట్టి చూస్తే, సినిమా కూడా భారీ హిట్ అవుతుందన్న నమ్మకం టీమ్‌లో ఉంది.

# వివాదం తర్వాత మళ్లీ మొదలైన బిగ్ బాస్



కన్నడ బిగ్ బాస్ సీజన్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తుండగా, షో జరుగుతున్న జోలీవుడ్ స్టూడియోపై అధికారులు మెరుపు దాడులు జరిపిన విషయం తెలిసిందే. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు పాటించలేదన్న కారణంతో బెంగళూరులోని బిడది ప్రాంతంలోని జోలీవుడ్ స్టూడియోను అధికారులు సీజ్ చేశారు. ఈ స్టూడియో నుంచి ప్రతిరోజూ 2.5 లక్షల లీటర్ల శుద్ధి చేయని నీరు బయటకు విడుదలవుతోందన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కాలుష్య నియంత్రణ బోర్డు నోటీసులు జారీ చేసింది. అయితే నిర్వాహకులు ఈ నోటీసులను పట్టించుకోకపోవడంతో తహసీల్దార్ తేజస్విని నేతృత్వంలో అధికారులు స్టూడియోకు తాళం వేశారు. ఈ ఘటనతో బిగ్ బాస్ షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇంట్లో ఉన్న 17 మంది కంటెస్టెంట్లను తాత్కాలికంగా ఈగిల్టన్ రిసార్ట్‌కి తరలించారు. ఈ పరిణామాలపై షో హోస్ట్ కిచ్చా సుదీప్ స్వయంగా జోక్యం చేసుకోవడంతో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. జోలీవుడ్ స్టూడియోకి మరో అవకాశం ఇవ్వాలని బెంగళూరు సౌత్ డిప్యూటీ కమిషనర్‌ని ఆదేశించారు. జిల్లా మేజిస్ట్రేట్ జోలీవుడ్ స్టూడియోకు కాలుష్యానికి సంబంధించిన సమస్యలని సరిచేసేందుకు 10 రోజుల గడువు ఇచ్చారు. కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం, స్టూడియో ఎటువంటి సంబంధం లేదని కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత, బిగ్ బాస్ షో నిర్వహించడానికి అనుమతి ఇచ్చారు. బుధవారం తెల్లవారుజామున డిప్యూటీ కమిషనర్ యశ్వంత్ వి. గురుకర్ మరియు సౌత్ ఎస్పీ శ్రీనివాస్ గౌడ సమక్షంలో జోలీవుడ్ స్టూడియో గేట్‌ను తిరిగి తెరిచారు. కంటెస్టెంట్లను మళ్లీ బిగ్ బాస్ ఇంటికి తీసుకువచ్చారు. ప్రస్తుతం బిగ్ బాస్ షో నిర్వహణకు మాత్రమే అనుమతి ఉన్నట్లు అధికారులు తెలిపారు. స్టూడియోలో ఇతర వాణిజ్య కార్యక్రమాలపై నిషేధం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ ఘటనపై స్పందించిన కిచ్చా సుదీప్, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. "ఎలాంటి గందరగోళం లేకుండా సమస్యను పరిష్కరించి, షో కొనసాగేందుకు మార్గం సుగమం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను," అని పేర్కొన్నారు.

# అదరగొట్టిన బింబిసార బ్యూటీ



హీరోయిన్ క్యాథరిన్ ట్రెసా. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన అమ్మాయి. ఇద్దరమ్మాయిలు, సరైనోడు, బింబిసార వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. వరుణ్ సందేశ్ నటించిన చమ్మక్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. ఆ తర్వాత అల్లు అర్జున్ సరసన ఇద్దరమ్మాయిలతో సినిమాలో మెరిసింది. తెలుగులో అనేక చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి మాత్రం క్రేజ్ రాలేదు. హీరోయిన్ క్యాథరిన్ ట్రెసా. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన అమ్మాయి. ఇద్దరమ్మాయిలు, సరైనోడు, బింబిసార వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. వరుణ్ సందేశ్ నటించిన చమ్మక్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. హీరోయిన్ క్యాథరిన్ ట్రెసా. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన అమ్మాయి. ఇద్దరమ్మాయిలు, సరైనోడు, బింబిసార వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. వరుణ్ సందేశ్ నటించిన చమ్మక్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. ఆ తర్వాత అల్లు అర్జున్ సరసన ఇద్దరమ్మాయిలతో సినిమాలో మెరిసింది. తెలుగులో అనేక చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి మాత్రం క్రేజ్ రాలేదు. చాలా రోజుల తర్వాత అల్లు అర్జున్ నటించిన సరైనోడు సినిమాతో హిట్ అందుకుంది. ఆ తర్వాత అల్లు అర్జున్ సరసన ఇద్దరమ్మాయిలతో సినిమాలో మెరిసింది. తెలుగులో అనేక చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి మాత్రం క్రేజ్ రాలేదు. చాలా రోజుల తర్వాత అల్లు అర్జున్ నటించిన సరైనోడు సినిమాతో హిట్ అందుకుంది. ఆతర్వాత మళ్లీ అవకాశాల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. కళ్యాణ్ రామ్ హీరోగా నటించినా బింబిసార సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమాలు వరుసగా హిట్ అవుతున్నప్పటికీ ఈ చిన్నదానికి అనుకున్నంత క్రేజ్ మాత్రం రాలేదు. ఆతర్వాత మళ్లీ అవకాశాల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. కళ్యాణ్ రామ్ హీరోగా నటించినా బింబిసార సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమాలు వరుసగా హిట్ అవుతున్నప్పటికీ ఈ చిన్నదానికి అనుకున్నంత క్రేజ్ మాత్రం రాలేదు. గత రెండేళ్లుగా సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది క్యాథరిన్. చివరగా 2022లో రిలీజ్ అయిన నితిన్ మాచర్ల నియోజకవర్గం చిత్రంలో కనిపించింది. ఇటీవలే తనకు ఉన్న ఓ వింత జబ్బును బయట పెట్టి వార్తల్లో నిలిచింది. గత రెండేళు్గా సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది క్యాథరిన్. చివరగా 2022లో రిలీజ్ అయిన నితిన్ మాచర్ల నియోజకవర్గం చిత్రంలో కనిపించింది. ఇటీవలే తనకు ఉన్న ఓ వింత జబ్బును బయట పెట్టి వార్తల్లో నిలిచింది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు రెగ్యులర్ గా ఫొటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు రెగ్యులర్ గా ఫొటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# బ్లాక్ శారీలో తళుక్కుమన్న దిల్ రాజు భార్య




గతంలో పోల్చుకుంటే దిల్ రాజు సతీమణి తేజస్విని ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా మారింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను ఎప్పటికప్పుడు ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేస్తోంది. అలాగే తన లేటెస్ట్ ఫొటోలు, వీడియోలను కూడా సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటోంది. టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు 2020లో తేజస్వినిని రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరికి ఒక అన్వి రెడ్డి అనే బాబు ఉన్నాడు. టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు 2020లో తేజస్వినిని రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరికి ఒక అన్వి రెడ్డి అనే బాబు ఉన్నాడు. దిల్ రాజు మొదటి భార్య అనిత 2017లో గుండెపోటుతో చనిపోయింది. ఇది జరిగిన మూడేళ్లకు అంటే 2020లో తేజస్వినిని ఆయన రెండో వివాహం చేసుకున్నారు. 2022లో ఈ దంపతులకు అన్వి రెడ్డి అనే కుమారుడు జన్మించాడు. దిల్ రాజు మొదటి భార్య అనిత 2017లో గుండెపోటుతో చనిపోయింది. ఇది జరిగిన మూడేళ్లకు అంటే 2020లో తేజస్వినిని ఆయన రెండో వివాహం చేసుకున్నారు. 2022లో ఈ దంపతులకు అన్వి రెడ్డి అనే కుమారుడు జన్మించాడు. దిల్ రాజు, తేజస్వినిల పరిచయం ఒక ఫ్లైట్ లో జరిగిందట. ఆ తర్వాత అది ప్రేమగా మారడం, ఆ తర్వాత పెద్దల అనుమతితో పెళ్లిపీటలెక్కామని ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది తేజస్విని. దిల్ రాజు, తేజస్వినిల పరిచయం ఒక ఫ్లైట్ లో జరిగిందట. ఆ తర్వాత అది ప్రేమగా మారడం, ఆ తర్వాత పెద్దల అనుమతితో పెళ్లిపీటలెక్కామని ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది తేజస్విని. గతంలో సోషల్ మీడియాలో పెద్దగా యాక్టివ్ గా ఉండేది కాదు తేజస్విని. అయితే ఇప్పుడు మాత్రం నెట్టింట చురుగ్గా ఉంటోంది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటోంది. గతంలో సోషల్ మీడియాలో పెద్దగా యాక్టివ్ గా ఉండేది కాదు తేజస్విని. అయితే ఇప్పుడు మాత్రం నెట్టింట చురుగ్గా ఉంటోంది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటోంది. భర్తతో కలిసి దిగిన వెకేషన్, టూర్స్ ఫొటోలు, పండగలు ఇతర ప్రత్యేక సందర్భాల్లో దిగిన ఫొటోలను ఎప్పటికప్పుడు ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేస్తోంది తేజస్విని. భర్తతో కలిసి దిగిన వెకేషన్, టూర్స్ ఫొటోలు, పండగలు ఇతర ప్రత్యేక సందర్భాల్లో దిగిన ఫొటోలను ఎప్పటికప్పుడు ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేస్తోంది తేజస్విని. అలా తాజాగా బ్లాక్ సారీలో ఎంతో అందంగా కనిపించింది తేజస్విని. ఈ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయగా ఇప్పుడు బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అలా తాజాగా బ్లాక్ సారీలో ఎంతో అందంగా కనిపించింది తేజస్విని. ఈ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయగా ఇప్పుడు బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# పవన్ కల్యాణ్ సురేందర్ రెడ్డి కాంబో సినిమా మళ్లీ లైన్‌లోకి



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మరియు మాస్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందనుందంటూ కొన్నాళ్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్మెంట్లు, కోవిడ్, దర్శకుడు ఇతర ప్రాజెక్టులతో బిజీ అవ్వడం వల్ల ఈ సినిమా ప్రారంభం కాకుండానే నిలిచిపోయింది. అయితే ఇప్పుడు ఈ సినిమా గురించి మళ్లీ సోషల్ మీడియాలో చర్చలు మొదలయ్యాయి. ఈ చిత్రాన్ని నిర్మాత రామ్ తల్లూరి తన %యా=ు% ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించబోతున్నారు. కొన్ని సంవత్సరాల క్రితమే ఈ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసినప్పటికీ, అనేక కారణాల వల్ల వాయిదా పడింది. దర్శకుడు సురేందర్ రెడ్డి గతంలో అఖిల్ అక్కినేనితో చేసిన "ఏజెంట్" సినిమాతో బిజీగా ఉండగా, పవన్ రాజకీయాల్లో ఎక్కువగా ఉండటంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదు. ఇప్పటికే పవన్ కల్యాణ్ తను కమిటైన "ఉస్తాద్ భగత్ సింగ్" సినిమాను పూర్తిచేశారు. ఈ క్రమంలో సురేందర్ రెడ్డి సినిమాకు పవన్ కాల్షీట్లు ఇచ్చే అవకాశం ఉందని వార్తలు వెలుగులోకి వచ్చాయి. సురేందర్ రెడ్డి సినిమాలకు ప్రత్యేకమైన స్టైల్ ఉంటుంది. ఆయన డైరెక్షన్‌లో హీరోలు చాలా ఎనర్జీటిక్‌గా, స్టైలిష్‌గా కనిపిస్తారు. గతంలో వచ్చిన కిక్, రేసు గుర్రం. సైరా వంటి సినిమాలు దీనికి ఉదాహరణలు. ఈ ప్రాజెక్ట్ కూడా అలాంటి మాస్ ప్లస్ స్టైల్ మిక్స్‌తో వస్తుందని టాక్. నిర్మాత రామ్ తల్లూరి గతంలో మాట్లాడుతూ, పవన్ కథ వినగానే చాలా ఇష్టపడ్డారని, ఆయన స్వయంగా వచ్చి హగ్గ్ కూడా చేసుకున్నారని చెప్పాడు. ఇదే నిజం అయితే, ఈ సినిమా ఖచ్చితంగా పవన్ కెరీర్‌లో స్పెషల్ ప్రాజెక్ట్ అవుతుంది. ఈ కాంబినేషన్‌పై పవన్ ఫ్యాన్స్‌కి ఇప్పటికీ భారీ ఎక్స్‌పెక్టేషన్ ఉంది. తాజాగా ఈ వార్తలు వెలుగులోకి రావడంతో, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో హంగామా చేస్తున్నారు. ఒకవేళ ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తే, "%యా+%" తరహాలో మరొక మాస్ ఫీస్ట్ రెడీ అవుతుందన్న మాట. పవన్ చివరిగా ఓజీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమా పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది.

# వెంకటేశ్ సినిమా కోసం త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్లాన్ ఛేంజ్



నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ప్లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.

**Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567**